

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV — STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 120 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 31, మార్చి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


రాష్ట్రపతి ఉత్తర్వులు 76 సంవత్సరాల తర్వాత గుర్తుకొచ్చాయా

దాడి జరిగింది పాస్టర్ పై అది కేవలం ఒక ప్రాంతానికి సంబంధించిన సమస్య

1950 రాష్ట్రపతి తీర్పులో షెడ్యూల్ కులాల తరపున పాల్గొన్నది అగ్రవర్ణాలే

రాజ్యాంగంలో లేని మతాలను ప్రేరేపిస్తున్న ప్రభుత్వాలపై చర్యలు ఎక్కడ

భారతదేశం లౌకిక దేశంగా 42 అమెండ్మెంట్ ఆఫ్ ఆక్ట్ 1976 ఎందుకు మర్చిపోయారు

వందేళ్లుగా క్రైస్తవ్యాన్ని ప్రకటిస్తున్న అగ్రవర్ణాల జాడ ఎక్కడ

కుల వ్యవస్థను రద్దు చేసే సాహసం చేయగల సత్తా ఎవరికి ఉంది

దేశంలో షెడ్యూల్ కులాలు అర్జీ పెట్టుకుంటున్న ఎస్సీ ఎస్టీ కేసులు ఎక్కడ నిలబడుతున్నాయి

మతానికి కులానికి సంబంధం ఏంది

మసీదులలోనికి వెళ్లే రాజకీయ నాయకులకు ముస్లిం హోదా కల్పించగలరా

మతం అనే రాజకీయాన్ని ప్రేరేపించడం దేశ చరిత్రలో హీనమైన ప్రక్రియ

డాక్టర్ బరిగెల శివ




డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# సుప్రీం తీర్పుపై సర్వత్రా విమర్శలు !

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

సర్వ కులమతాలకు సమాన ప్రాధాన్యత నిచ్చే విధంగా న్యాయస్థానాల నిర్వహణ ఉండాలని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. దేశంలో అధికారంలో ఉంటున్న ప్రభుత్వాలకు అనుగుణమైన తీర్పులు ఇస్తూ ప్రభుత్వాలు మెప్పుకోసం పనిచేసే న్యాయస్థానాలు ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేయగలవని సుప్రీంకోర్టు ఏకపక్షంగా విడుదల చేసిన ఉత్తర్వులతో ప్రభుత్వాల కక్షపూరిత వైఖరి వెలుగులోనికి వచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దుర్మార్గపు పాలనను పాలిస్తున్నందునే ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రభుత్వాన్ని ఇచ్చిన నివేదికను బలపరిచిందని దాడి జరిగిన వ్యక్తికి న్యాయం చేయాల్సిన పోలీసు యంత్రాంగం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏకంగా భారతదేశాన్ని తప్పు పట్టించే విధంగా తప్పుడు సమాచారంతో హైకోర్టు ఉత్తర్వులను బలపరిచి వాటిని సుప్రీంకోర్టులో బలపరచబడే విధంగా ఘోరమైన ఆలోచనలను దేశ ప్రజలపై దేశంలోని షెడ్యూల్ కులాలపై నెట్టివేసిందని తీవ్రంగా హెచ్చరించారు. 2024 సంవత్సరంలో గాని ప్రజాసేవను మరిచిపోయిన నాయకుడు సనాతన ధర్మం అవతారం ఎత్తుతాడని ఎవరూ ఊహించి ఉండలేరన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మణిపూర్ లాంటి మతకల్లోలాలు రెచ్చగొట్టబడుతున్నాయని క్రైస్తవులపై షెడ్యూల్ కులస్తులపై ఎస్సీ, దళితులపై, విపరీతమైన కక్ష పెంచుకున్న ఆంధ్రప్రదేశ్ పాలకులు రాష్ట్రాన్ని షెడ్యూల్ కులాలను ముక్కలు చెక్కలుగా విభాగిస్తూ వాళ్ల కృరత్వాన్ని బలపరుచుకుంటున్నారని హెచ్చరించారు. కులం అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు మతం అనేది వ్యక్తిగత భావ స్వేచ్ఛ ప్రకటనకు మత స్వేచ్ఛ ప్రకటనకు సంబంధించినదిగా గుర్తించాల్సింది పోయి కేవలం షెడ్యూల్ కులాలకు చెందినవారు మాత్రమే మతం మారితే కులం వర్తించదు అని సుప్రీంకోర్టు తీర్మానించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సుప్రీంకోర్టులో జరుగుతున్న వాదోపవాదనులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న గవర్నమెంట్ ప్లీడర్స్, స్టాండింగ్ కౌన్సిలర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ సామాన్యుడు వేసిన కేసు ముందు ఓడిపోవడం ఎలా భావిస్తున్నారో దేశ ప్రజలకు తెలపాలన్నారు. కేసులోని అంశం పూర్తిగా దాడికి సంబంధించినదై ఉంటుండగా 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులను పరిగణలోనికి తీసుకున్న సుప్రీంకోర్టు న్యాయస్థానం భారత పార్లమెంట్ లోని

- మిగతా 2లో..

## తెలంగాణలో ఈగల్, హైడ్రా తరహాలో మరో సరికొత్త వ్యవస్థ

రేవంత్ రెడ్డి ప్రకటన



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఈగల్, హైడ్రా తరహాలో మరో కొత్త వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. మాదక ద్రవ్యాలను నిరోధించడానికి 'ఈగల్', హైదరాబాద్ నహానగరంలో చెరువులు, నాలాలు, ప్రభుత్వ స్థలాల రక్షణ కోసం 'హైడ్రా' అనే వ్యవస్థలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. త్వరలో ఆహార కల్తీ నియంత్రణ కోసం సరికొత్త వ్యవస్థను తీసుకువస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. సోమవారం ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ, హైడ్రా, ఈగల్ తరహాలో సరికొత్త వ్యవస్థను తీసుకువస్తామని అన్నారు. దేశంలో చట్టాలను అధ్యయనం చేసి పకడ్బందీ వ్యవస్థను రూపొందిస్తామని తెలిపారు. రైతుల హక్కులను కాపాడేందుకు తాము కనీస మద్దతు ధర చట్టం తీసుకువచ్చామని గుర్తు చేశారు. పంటకు ధర నిర్ణయించే అవకాశం రైతుకు లేకుండా పోయిందని వాపోయారు. వారి అవసరాలను ఆసరాగా చేసుకుని దళారులు దోపిడీ చేస్తున్నారని వ్యాఖ్యానించారు.

## వరంగల్‌కు కేంద్ర విద్యాసంస్థలు పెంచాలి

6

లోక్‌సభలో ఎంపీ కడియం కావ్య డిమాండ్

## మావోయిస్టు అగ్రనేత గణపతికి తెలంగాణ డీజీపీ కీలక సూచన

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

దేశంలో మావోయిజం నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం విధించిన మార్చి 31 డెడ్‌లైన్ మరికొన్ని గంటల్లో ముగియనున్న నేపథ్యంలో, తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మావోయిస్టులకు కీలక పిలుపునిచ్చారు. హింసా మార్గాన్ని విడనాడి, జనజీవన స్రవంతిలో కలిసి గౌరవప్రదమైన జీవితం గడపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా అనారోగ్యంతో ఉన్న మావోయిస్టు అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ్ రావు తక్షణమే లొంగిపోవాలని కోరారు. గణపతి ఆరోగ్యం క్షీణించిందని తమకు సమాచారం ఉందని వెల్లడించిన డీజీపీ... ఆయన లొంగిపోతే ప్రభుత్వ ఖర్చులతోనే పూర్తి స్థాయిలో మెరుగైన వైద్యం అందిస్తామని భరోసానిచ్చారు. గణపతితో పాటు అజ్ఞాతంలో ఉన్న మరో ఏడుగురు ముఖ్య నేతలు కూడా వెంటనే ఆయుధాలు వీడాలని కోరారు. గత రెండేళ్లలో 721 మంది మావోయిస్టులు లొంగిపోయారని, వారందరికీ ప్రభుత్వం తరపున మెరుగైన పునరావాసం కల్పించామని ఆయన గుర్తు చేశారు. కేంద్రం విధించిన గడువు రేపటితో ముగియనున్న తరుణంలో, అజ్ఞాతంలో ఉన్న వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని సూచించారు.






## ఎస్సీ హోదా రద్దు చేయడం కాదు, కుల వ్యవస్థను రద్దు చేయండి

పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ

**ప్రెస్ మీటు మార్చి 30 జైభీమ్ న్యూస్**

ఎస్సీల మత స్వేచ్ఛను హరించే 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధం వివక్షతకు ప్రతిరూపం. కుల వివక్షతను రూపుమాపడం చేతకానప్పుడు కుల వ్యవస్థను రద్దు చేయండి. ఓసి, బిసి క్రైస్తవులకు లేని నిబంధనలు ఎస్సీలకు మాత్రమే ఎందుకు క్రైస్తవాన్ని ప్రచారం చేసే మత ప్రచారకులంతా అగ్రకులాలే. సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15 మరియు 25 కు పూర్తి విరుద్ధం. హిందూ దేవాలయాలలోకి రావద్దు, ఇంకో మతంలోకి వెళ్ళద్దు అని దళితులకు ఆంక్షలు పెట్టడం దుర్మార్గం. ఏమి తినాలో, ఎలా ఉండాలో, ఎక్కడికి వెళ్ళాలో, ఏ విశ్వాసాలు పాటించాలో మీరే నిర్ణయిస్తారా

- మిగతా 2లో..

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారు: కేటీఆర్



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ భూ కబ్జాల పర్వం కొనసాగిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో ఈరోజు ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. వట్టినాగులపల్లిలో సతీశ్ షా కుటుంబానికి చెందిన 27 ఎకరాల భూమిపై మంత్రి పొంగులేటి కన్ను పడిందని కేటీఆర్ ఆరోపించారు. సుమారు రూ. 1,400 కోట్ల విలువ చేసే ఈ భూమిని దక్కించుకోవడానికి జేసీబీలతో వచ్చి గోశాలను, కాంపౌండ్ వాల్‌ను కూల్చివేశారని మండిపడ్డారు. భూమి ఇవ్వకపోతే సజీవంగా పాతిపెడతామని బాధితులను బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులకు రక్షణ కల్పించిన నిజాయతీ గల పోలీస్ అధికారి అజీబుల్లా ఖాన్‌ను మరుసటి రోజే బదిలీ చేయడం ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు నిదర్శనమని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని కేటీఆర్ ఆరోపించారు. నిజాం కాలం నాటి భూములను కూడా ఈ జాబితాలోకి చేర్చి, రైతులను భయాందోళనలకు గురిచేసి, భూములు గుంజుకోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ అక్రమాలపై ఫిర్యాదు చేసేందుకు త్వరలోనే గవర్నర్‌ను కలుస్తామని, అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి అక్రమ మైనింగ్, భూ కుంభకోణాలపై కేవలం సీబీసీఐడీ విచారణ సరిపోదని, వెంటనే సభా సంఘాన్ని (హౌస్ కమిటీ) వేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మంత్రి పదవిలో ఉంటే విచారణ నిష్పక్షపాతంగా జరగదని... పొంగులేటి తక్షణమే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సీబీసీఐడీ విచారణ పేరుతో మంత్రిని కాపాడే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తోందని ఆరోపించారు. ఇదే సమయంలో పోలీసులకు కేటీఆర్ హెచ్చరికలు జారీ చేశారు. “పాలకుల ఒత్తిడికి లొంగి అక్రమాలకు సహకరిస్తే భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదు” అని హెచ్చరించారు. అక్రమాలకు అండగా నిలవవద్దని, ప్రజల పక్షాన ఉండాలని పోలీసులను కోరారు. బాధితుల పేర్లు బయటపెట్టకుండా బీఆర్ఎస్ లీగల్ సెల్ ద్వారా వారికి ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. భూ కబ్జాలకు వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఈ పర్యటనలో కేటీఆర్ వెంట పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయండి: గవర్నర్ ను కోరిన బీఆర్ఎస్ నేతలు



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై అక్రమ మైనింగ్, భూ కబ్జా ఆరోపణలు ఉన్నాయని, ఆయన్ను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం సోమవారం గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కలిసి వినతి పత్రం సమర్పించారు. మంత్రికి సంబంధించిన అక్రమ మైనింగ్, భూ కబ్జాలపై ఆధారాలను గవర్నర్‌కు సమర్పించినట్లు బీఆర్ఎస్ నేతలు తెలిపారు. మంత్రికి సంబంధం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మైనింగ్ కార్యకలాపాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ ఆరోపించింది. జంట జలాశయాల పరిరక్షణ ప్రాంతాల్లో సైతం మైనింగ్ చేస్తోందని, దీనికి సంబంధించి కనీస అనుమతులు కూడా తీసుకోలేదని పేర్కొంది. ఈ అక్రమాల వల్ల ప్రభుత్వ ఖజానాకు వందల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని ఫిర్యాదులో వివరించింది. ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావిస్తే, తమ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను సస్పెండ్ చేశారే తప్ప ప్రభుత్వం స్పందించలేదని నేతలు అన్నారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు నోటీసులు ఇచ్చినట్లు ప్రభుత్వం సభలో అంగీకరించడమే అక్రమాలకు నిదర్శనమని వారు వెల్లడించారు. గవర్నర్‌తో భేటీ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ వ్యవహారంపై సిట్టింగ్ హైకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వద్దే హోం శాఖ ఉన్నందున సీఐడీ వంటి రాష్ట్ర ఏజెన్సీలపై తమకు నమ్మకం లేదన్నారు. పొంగులేటి మంత్రిగా కొనసాగితే విచారణను ప్రభావితం చేసే ప్రమాదం ఉందని, కాబట్టి ఆయన్ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని కోరారు. అవినీతి ఆరోపణలపై విచారణ జరిపిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. దమ్ముంటే పొంగులేటి వ్యవహారంతో పాటు అమృత్ స్కామ్, ఫోన్ ట్యాపింగ్, సింగరేణి అక్రమాలపై కూడా విచారణకు ఆదేశించాలని సవాల్ విసిరారు. ఈ విషయంలో బీజేపీ మౌనంగా ఉండటాన్ని కూడా ఆయన విమర్శించారు.

# సుప్రీం తీర్పుపై సర్వత్రా విమర్శలు

మొదటి పేజీ తరువాయి

**సుప్రీం తీర్పుపై సర్వత్రా విమర్శలు**

42వ అమెడ్మెంట్ చట్టం 1976 ను పరిగణలోనికి తీసుకోకుండా ఎందుకు విస్మరించిందంటూ సూటిగా నిలదీశారు. 42వ చట్ట సవరణ ద్వారా భారతదేశం లౌకిక దేశంగా భారత పార్లమెంట్ చట్టం రూపొందించిన విషయాన్ని ఎందుకు మర్చిపోయారన్నారు. అన్ని మతాలకు సమాన ప్రాధాన్యతను ఇచ్చే హక్కు చట్టం రూపంలో పార్లమెంట్లో అమలు చేయబడి ఉంటుండగా 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను పరిగణలోకి తీసుకున్నామని తెలపడం వెనకాల పూర్తిగా ప్రభుత్వాల కుట్రలు దాగి ఉన్నాయని తెలిపారు. 1950లో జరిగిన రాష్ట్రపతి ఆమోదించిన తీర్పులో చట్టవిరుద్ధమైన నిర్ణయంలో, రాజ్యాంగ విరుద్ధమైన నిర్ణయంలో దేశ ప్రజలకు షెడ్యూల్ కులాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతున్నందునే ఉన్నపాటుగా 42వ చట్ట సవరణను అమలు పరిచారన్న సంగతిని ఉన్నతమైన న్యాయవాదులు ఎక్కడ ప్రస్తావించలేకపోవడం షెడ్యూల్ కులాలకు చెందిన దళితులపై దాడులు చేయడమేనని గుర్తు చేశారు. నాటి 1950 రాష్ట్రపతి ఉత్తర్వులలో షెడ్యూల్ కులాల తరఫున వివిధ రాష్ట్రాల్లో నుండి ప్రాతినిధ్యం వహించిన ప్రతినిధులలో నలుగురు అగ్రవర్ణాలకు చెందిన వాళ్లేనని అలాంటప్పుడు షెడ్యూల్ కులాలకు చెందిన చట్ట సవరణకు న్యాయబద్ధమైన నిర్ణయం ఎలా జరుగుతుందని సూటిగా నిలదీశారు. ప్రస్తుతం దేశంలో భయంకరమైన సమస్యలు పేరుకుపోయి ఉంటున్నాయని ఆర్థిక సంక్షోభంతో పాటు అప్పుల భారం దేశాన్ని ఉన్నత స్థాయిలో పట్టిపీడిస్తుండగా ప్రపంచ దేశాలతో పోటీపడుతూ భారతదేశంలో ముందు వరుసలో అభివృద్ధి చేస్తున్నామని మోసపు మాటలు మాట్లాడే రాజకీయ నాయకులు అందరూ కులాన్ని అడ్డం పెట్టుకొని మతాన్ని అడ్డం పెట్టుకొని జాతులను అడ్డం పెట్టుకొని రాజకీయాల ఆడుతుండడం ఎంతటి నీతి మాలిన జీవితమో గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ఆర్ఎస్ఎస్ అనే సంస్థకు దేశవ్యాప్తంగా చట్టం లేనప్పుడు దేశంలో జరుగుతున్న ప్రతి అలజడులకు దాడులకు మతకల్లోలాలకు రాజకీయ గొడవలకు మహిళలను అత్యంత హీనంగా రేకులు చేసి చంపే దుస్సంఘటనలకు ఆర్ఎస్ఎస్ కారణమవుతున్నప్పుడు సుప్రీంకోర్టు సుమోటో కేసుగా స్వీకరిస్తూ దానిని ఎందుకు రద్దు పరచడం లేదంటూ సూటిగా నిలదీశారు. ఏ న్యాయస్థానమైనా పేద ప్రజల హక్కులను రక్షించడానికి మాత్రమే ఉంది గాని పేద ప్రజల హక్కులను శాసించడానికి లేదనేది సుప్రీంకోర్టు న్యాయమూర్తి గుర్తెరుగాలని సూచించారు. దేశాన్ని దరిద్రం లోనికి నెట్టివేస్తున్న ప్రభుత్వాలపై కొరడా జులిపించాల్సిన బాధ్యత సుప్రీం న్యాయస్థానానికి లేదా అంటూ అడిగారు. ప్రభుత్వాలు, ప్రజా వ్యతిరేక విధానాలను రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ఆచరిస్తూ అమలుపరుస్తున్నప్పుడు ప్రభుత్వాలకు దీటైన చట్టాలను రూపొందించి దేశ ప్రజలను రక్షించాల్సిన బాధ్యత సుప్రీంకోర్టు ధర్మాసనానికి ఉంటుంది కదా అంటూ గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా షెడ్యూల్ కులాలకు చెందిన నిమ్నస్థాయి వర్గీయులు ఎస్సీ ఎస్టీ కేసులు పెడుతున్న సందర్భంలో దేశవ్యాప్తంగా 79 సంవత్సరాల పాటుగా నడుస్తున్న ఎస్సీ ఎస్టీ కేసులలో ఎంత శాతం కేసులు న్యాయస్థానాల్లో నిలబడ్డాయో రాజకీయ నాయకులు, మతోన్మాదులు తెలపాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో భారతదేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో షెడ్యూల్ కులాలకు చెందిన ప్రభుత్వ అధికారిక సంక్షేమ కార్యాలయాలు ఉంటుండగా ఒక పాస్టర్ పై జరిగిన దాడిని దేశం మొత్తానికి రుద్ది మతం మార్కెట్ కులాన్ని తొలగిస్తామంటే ఎంతటి మోసమో దీనికి బాధ్యత ఎవరు వహించాల్సి ఉంటుందో ప్రభుత్వాలు సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. ఇప్పటికే అన్ని రాష్ట్రాలలో గవర్నర్ కార్యాలయాల ఆధారంగా కుల వ్యవస్థకు చెందిన గెజిట్స్ ఆధీనంలో అన్ని కులాలకు సంబంధించిన ఉత్తర్వులు ఉన్నాయని వాటిని కాదని సాధారణ కేసుకు సంబంధించి దేశం మొత్తాన్ని ఉన్నపాటుగా కులం రద్దు చేస్తామని నిర్ణయాన్ని రాజ్యాంగ విరుద్ధంగా అమలు పరుచాలని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలపై ఆధిపత్యం చెలాయించడం సుప్రీంకోర్టుకు గాని కేంద్ర ప్రభుత్వానికి గాని ఉందా అంటూ సూటిగా నిలదీశారు. అగ్రవర్ణాలకు చెందిన మత ప్రచారాలు ఏవిధంగా చూస్తారు అంటూ గుర్తు చేస్తూ మత బోధకులుగా క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తున్న అగ్రవర్ణాలు గానీ ఇతర కులస్తులకు గాని ఇదే రకమైన ఉత్తర్వులు వర్తిస్తావని సుప్రీంకోర్టు ఎందుకు తెలుపలేదంటూ సూటిగా అడిగారు. సమస్య మతం మీదన షెడ్యూల్ కులాల మీదన ఏ విధమైన క్లారిటీ లేకుండా పోతుందని ఆ మాత్రం అర్థం చేసుకోకుండా దేశానికి దిక్సూచిగా ఉన్న సుప్రీంకోర్టు ఇలాంటి నిర్ణయాలు చేసి పేదల జీవితాలను బుగ్గిపాలు చేయడం ఎంతవరకు సమంజమో సుప్రీంకోర్టు న్యాయమూర్తి తెలియజేయాలన్నారు. కుల వివక్ష మత వివక్ష వర్గ వివక్ష జాతి వివక్ష రాజకీయ వివక్ష కేవలం సామాన్యులైన బడుగు బలహీన వర్గాలకే కట్టబెడతామంటే భారతదేశం ఎవడి అబ్బ సొత్తు కాదంటూ తీవ్రంగా హెచ్చరించారు. ప్రస్తుతం దేశాన్ని పట్టి పీడిస్తున్న ఏకైక సమస్య మతమేనని మతాన్ని రాజకీయాల్లోకి తీసుకువచ్చి ఏకంగా ఎన్నికల ప్రచారాల్లో వాడుకుంటూ దేవుని పేరు చెప్పి ఓట్లు అడిగే సంస్కృతి ఓట్లు అడిగే చట్టం ఈ భారతదేశంలో ఏ చట్టంలో ఉందో ఏ రాజ్యాంగంలో పొందుపరచబడిందో దానిపై అత్యున్నత న్యాయస్థానం శ్వేత పత్రం విడుదల చేయాల్సిన అవసరం ఉందని కోరారు. హిందూ బౌద్ధ సిక్కు మతాలు మాత్రమే హక్కులు కల్పించబడ్డాయని వాటిలో మాత్రమే జీవించడానికి హక్కు ఉందన్నట్లుగా 1950 రాష్ట్రపతి ఉత్తర్వుల చట్టం తెలుపుతుందని ప్రచారం చేసే పెద్ద మనుషులంతా బౌద్ధ సిక్కు మతాలను తొలగించి కేవలం భారతదేశం హిందువులకు చెందినది మాత్రమేనని 145 కోట్ల ప్రజల జీవితాలను ఎందుకు ఆగం చేస్తున్నారంటూ సూటిగా నిలదీశారు. చట్టాన్ని చట్టం లాగా పాటించలేని న్యాయస్థానాలు రాజకీయాలకు లొంగిపోతే పేదల బ్రతుకులను కాపాడేది ఎవడంటూ సూటిగా అడిగారు. మాకు మాత్రమే న్యాయం జరగాలి మేం మాత్రమే దేశంలో బ్రతకాలి పేదలు ఈ దేశంలో బ్రతకడానికి వీల్లేదు షెడ్యూల్ కులాలు దేశం వీడి వెళ్లాలి హిందూమతంలో కూడా షెడ్యూల్ కులాలకు అవకాశం లేదు అనే రీతిగా భారత రాజ్యాంగాన్ని పక్కన పెడుతూ న్యాయస్థానాల రూపంలో కొత్త రకమైన ఉత్తర్వులను దేశంపై రుద్ది ఒకవైపు దాడులు మరోవైపు బెదిరింపులు ఇంకొక వైపు కేసులు అన్నిటికి మించి మారణాలతో ప్రాణాలు తీయించే చిల్లర రాజకీయ నాయకులు దేశ పాలనలో ఉన్నంతకాలం దేశ ప్రజలకు ఇలాంటి గతి తప్పదనేది రూఢీగా నమ్మాల్సి వస్తుంది అన్నారు. ప్రజలకు మేలు చేయలేని ప్రభుత్వాలు గానీ ప్రజల తరపున నిలబడలేని న్యాయస్థానాలు కానీ భగవంతులపై ప్రమాణం చేసి చట్టాలను అనుసరిస్తామంటూ ఏకంగా చట్టాలను న్యాయస్థానాలను రాజకీయ పలుకుబడికి తాకట్టు పెడుతూ భారత రాజ్యాంగ విలువలను విస్మరిస్తుండడం ఎంతవరకు కరెక్టో నిజాయితీ కలిగిన న్యాయమూర్తులు నిజాయితీ కలిగిన రాజకీయ నాయకులు వెల్లడించాల్సి ఉందన్నారు. ఒకవైపు దేశంలోని మహిళలు రేపిస్టు భాబాల చేతిలో పడి నలిగిపోతుంటే దాన్నే గొప్పతనంగా భావించుకునే బుద్ధిహీనత కలిగిన మానవ సంస్కృతిని, మానవ స్వభావం ఇంతలా దిగజారిపోవడం అలాంటి వాటిని న్యాయస్థానాలు చూసి చూడనట్టు పట్టింపు లేనట్లుగా చూస్తుండడం గమనార్హం అన్నారు. మొత్తం మీదుగా దేశంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం లేకుండా ఎస్సీలను బానిసలుగా చేసి సనాతన ధర్మానికి తాకట్టు పెట్టాలనే దుర్బుద్ధి ఏదైతే ఉందో అది కేవలం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కై సుప్రీంకోర్టును ప్రభావితం చేసినట్లుగా ఉందని తెలుగు ప్రజలు, తెలుగు రాష్ట్రాల్లోని ఎస్సీ కులస్తులు భావిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేస్తున్నారని గుర్తు చేశారు. దేశంలో జరగబోయే అల్లర్లకు మతాలపరమైన గొడవలకు పునాదులు వేసిన హీనమైన చరిత్ర ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూటగట్టుకుందని దానిని దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా కేవలం ఎస్సీ కులస్తులే కాకుండా గుబ్బండ వర్గాలు చీదరించుకుంటున్నయన్నారు.

# ఎస్సీ హోదా రద్దు చేయడం కాదు, కుల వ్యవస్థను రద్దు చేయండి : పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ

మొదటి పేజీ తరువాయి

దళితులు గొర్రెలు అనుకుంటున్నారా ఇకపై చెల్లవు. గాంధీ మరియు గాంధీ అనుచరుల కుట్రల వల్ల దళిత క్రైస్తవులు హక్కులు కోల్పోయారు. గాంధీ కుట్రల వల్ల దళితులు కమ్యునల్ అవార్డును మరియు మత స్వేచ్ఛ హక్కులను కోల్పోయారు. రాజ్యాంగ సమయంలో క్రైస్తవులకు ప్రాతినిధ్యం వహించింది అగ్రకులాలే. అందువల్లనే దళిత క్రైస్తవుల హక్కులపై వాళ్ళు మాట్లాడ లేదు. క్రైస్తవంలోకి వెళితే బ్రాహ్మణుల , రెడ్డిల , కమ్మల, వెలమ కులస్తుల సామాజిక హోదా మారనప్పుడు దళితుల ఎస్సీ హోదా ఎందుకు మారుతుంది. క్రైస్తవంలోకి మారిన అగ్రకులాలు ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు పొందుతున్నప్పుడు క్రైస్తవంలోకి మారిన దళితులు ఎస్సీ రిజర్వేషన్లు ఎందుకు పొందకూడదు క్రైస్తవంలోకి వెళ్ళినంత మాత్రాన దళితుల సామాజిక స్థితిగతులు మారవని డా . అంబేద్కర్ 1937లోనే స్పష్టం చేశారు. దళిత క్రైస్తవులు ఆత్మగౌరవానికి ,సామాజిక హక్కులకు దూరం అయ్యారని అంబేద్కర్ ఆవేదన చెందాడు. కుల వ్యవస్థ అన్ని మతాలను ప్రభావితం చేస్తుంది. కుల వ్యవస్థ వల్ల దళితులు పశు వుల కన్నా హీనంగా చూడబడ్డారు. కుల వ్యవస్థ వల్లనే హిందూ మతం ప్రపంచ వ్యాప్తంగా విస్తరించలేకపోయింది. క్రైస్తవం ,ఇస్లాం ప్రపంచ



వ్యాప్తంగా ప్రభావం చూపుతుంటే హిందూ మతం ఎందుకు ప్రభావం చుపెట్టలేకపోతుందో ఆలోచించి లోపాలు సరి చేసుకోవాలి. అఖండ భారత్ నుండి ప్రస్తుత భారత్ మిగిలింది, కుల వ్యవస్థ ఇలాగే కొనసాగితే ప్రస్తుత భారత్ కూడా మిగలదేమో అని ఆందోళనగా ఉంది. అందుకే కుల వ్యవస్థను రద్దు చేయాలి. హిందూ దేవాలయాలు అందరివి అయినప్పుడు బ్రాహ్మణులు మాత్రమే పూజారులుగా ఎందుకు ఉండాలి. హిందూ దేవాలయాలలో పూజలు బ్రాహ్మణులు మాత్రమే చేయాలని రాముడు, కృష్ణుడు, వేంకటేశ్వర స్వామి చెప్పారా అయోధ్య మొదలుకొని అన్ని దేవాలయాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలను పూజారులుగా నియమించాలి. రాముడికి, శ్రీ కృష్ణుడికి తోడుగా యుద్ధంలో నిలిచింది



దళితులు, గిరిజనులు మరియు బీసీలే కానీ బ్రాహ్మణులు కాదు. అందువల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీలె దేవాలయాల్లో పూజారులుగా ఉండాలి. 1956 లో సిక్కు దళిత క్రైస్తవులకు , 1990 లో బౌద్ధ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించినట్లుగానే దేశ వ్యాప్తంగా దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదా ఇవ్వాలి. దళిత క్రైస్తవులు అంబేద్కర్ , నెల్సన్ మండేలా, మార్టిన్ లూతర్ కింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని పోరాటం చేయాలి. ప్రార్థనలు మాత్రమే కాదు పోరాటం కూడా దళిత క్రైస్తవులు చేయాలి. దళిత క్రైస్తవులు పోరాటం చేస్తే ఎమ్మార్పీఎస్ వారికి అండగా ఉంటుంది. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి డా.గోవిందు నరేష్ మాదిగ ఎమ్మార్పీఎస్, రాష్ట్ర అధ్యక్షులు.

# మంగపేట నూతన కార్యదర్శి బాధ్యతలు చేపట్టిన గగ్గురి ప్రవీణ్

**మంగపేట మార్చి 30: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా నూగుర్ వెంకటాపురంలో కార్యదర్శిగా పని చేసి నూతనంగా మంగపేట కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్న గగ్గురి ప్రవీణ్ కొత్తగా రావడంతో, మంగపేట పంచాయతీ సిబ్బంది నూతనంగా బాధ్యతలు చేపట్టిన గగ్గురి ప్రవీణ్ కు చాలువతో సన్మానం చేసిన పంచాయతీ సిబ్బంది ఇట్టి కార్యక్రమం లో పంచాయతీ సిబ్బంది పెందోట నర్సిముర్తి, లంజపెల్లి రవీ, చేరాల రాజేశ్వరరావు, పెందోట శ్రీనివాస్, లంజపెల్లి పుల్లయ్య, లంజపెల్లి నర్సమ్మ, సత్తనపెల్లి అలివేలు, లంజపెల్లి లక్ష్మి, గుండేటి సత్యం తదితరులు పాలుగోన్నారు



# హనుమకొండలో కాంగ్రెస్ బలోపేతానికి కసరత్తు





**మండల, డివిజన్ కమిటీల నియామక ప్రక్రియ వేగవంతం**

**హన్మకొండ, 39 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృతంగా కసరత్తు కొనసాగుతోంది. పాత కమిటీలను రద్దు చేసి, పారదర్శక విధానంలో నూతన కమిటీలను ఏర్పాటు చేసే ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ క్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఐనవోలు మండలానికి సంబంధించిన నూతన కమిటీల ఎంపికపై అబ్జర్వర్లతో కలిసి సమీక్షా సమావేశం ఐనవోలులోని మ్యాంగో ఫార్మ్ స్టే రిసార్ట్‌లో నిర్వహించారు. అబ్జర్వర్లుగా నియమితులైన కుందూర్ వెంకట్ రెడ్డి, పింగిలి వెంకట్ రెడ్డి, బిల్లా ఉదయ్ రెడ్డి, మదన్ గౌడ్, పి. సారంగపాణి పర్యవేక్షణలో ఈ సమావేశం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు అసెంబ్లీ సమావేశాలతో బిజీగా ఉండటంతో, వారి సూచనలు తీసుకుని సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మండల కమిటీ కోసం ఆశావాహుల నుంచి మొత్తం 51 దరఖాస్తులు స్వీకరించారు. ఇక, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44, 45, 46, 64 డివిజన్లను "క్లస్టర్-1"గా గుర్తించి, ఆయా డివిజన్ కమిటీల నియామక ప్రక్రియను కూడా ప్రారంభించారు. ఈ ప్రక్రియ పర్యవేక్షణకు జన్ను అనిల్, శివరాం అబ్జర్వర్లుగా నియమితులయ్యారు. భట్టుపల్లిలోని ఏ.జి.ఆర్ గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ డివిజన్లకు సంబంధించి 26కు పైగా దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి సమర్థవంతమైన, క్రియాశీలక నాయకత్వాన్ని ముందుకు తీసుకురావడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రస్తుత మండల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులతో చర్చించి, ఏకాభిప్రాయంతో కమిటీలను రూపొందిస్తున్నామని చెప్పారు. ప్రజా సమస్యలపై పోరాడే వారికే కమిటీల్లో చోటు కల్పిస్తామని స్పష్టం చేశారు. నూతన కమిటీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు సముచిత ప్రాధాన్యత కల్పించడమే కాకుండా, మహిళలకు కనీసం 30 శాతం ప్రాతినిధ్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే, పార్టీలో కనీసం మూడు సంవత్సరాలుగా చురుకుగా పనిచేసిన, 35 సంవత్సరాల పైబడిన నాయకులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. రెండు సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసిన మండల అధ్యక్షుల స్థానాల్లో కొత్త వారికి అవకాశం కల్పిస్తూ, పార్టీకి నూతన ఉత్సాహాన్ని తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. ప్రతి డివిజన్ నుంచి ముగ్గురు అర్హులైన అభ్యర్థుల పేర్లను ప్రతిపాదిస్తూ, పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలోనే బలమైన కమిటీలను ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశాల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు, మండల ప్రధాన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మనవడి ఆస్తిపై తాత కక్ష..

**మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములుపై కేసు నమోదు**
**ఫోర్జరీ పత్రాలతో 4 ఎకరాల భూమి బదిలీ?**
**కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ విచారణ ప్రారంభం**
**ఆర్డీఓ పరిశీలనలో వెలుగులోకి వచ్చిన అంశాలు**
**రాతి ఫెన్సింగ్ కూల్చివేతపై అదనపు ఆరోపణలు**





**వరంగల్ జిల్లా/ ఐనవోలు, మార్చి 30 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లా ఐనవోలు మండలం నందనం గ్రామంలో కుటుంబ ఆస్తి వివాదం తీవ్ర రూపం దాల్చి, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములుపై పోలీస్ కేసు నమోదైంది. రక్తసంబంధాల కంటే ఆస్తి పాశమే పైచేయి సాధించిన ఈ ఘటన స్థానికంగా సంచలనం రేపుతోంది. వివరాల్లోకి వెళ్తే... గజ్జెల్లి శ్రీరాములు తన మనవడు బొద్దుల పృథ్వీరాజ్‌కు అండగా నిలవాల్సిన సమయంలో, అతని ఆస్తిపైనే కన్నేశాడనే ఆరోపణలు ఉన్నాయి. పృథ్వీరాజ్ అమెరికాలో ఉండటాన్ని ఆసరాగా తీసుకుని, సర్వే నంబర్లు 91/1, 91/బి/1లో ఉన్న సుమారు 4 ఎకరాలు 16 గుంటల భూమిని ఫోర్జరీ పత్రాల ద్వారా తన పేరిట పట్టా చేయించుకున్నట్లు బాధితుడు ఆరోపిస్తున్నాడు. తల్లి మరణంతో ఒంటరిగా మిగిలిన పృథ్వీరాజ్‌కు తాతే అండగా ఉంటాడని భావించినప్పటికీ, తన ఆస్తి అక్రమంగా మార్పిడి అయినట్లు తెలుసుకుని తీవ్ర షాక్‌కు గురయ్యాడు. ఈ వ్యవహారాన్ని "కంచే చేను మేసినట్లుగా" ఉందంటూ జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్, సంబంధిత రెవెన్యూ అధికారులకు విచారణ ఆదేశించారు. ఆర్డీఓ క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి పరిస్థితులను సమీక్షించారు. ప్రాథమిక విచారణలో శ్రీరాములు తన మనవడిపై కక్షతో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించినట్లు గుర్తించినట్లు సమాచారం. అదేవిధంగా, పృథ్వీరాజ్‌కు చెందిన భూమి చుట్టూ ఉన్న రాతి ఫెన్సింగ్‌ను శ్రీరాములు తన అనుచరులతో కలిసి కూల్చివేసినట్లు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటనపై బాధితుడు ఐనవోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రెవెన్యూ రికార్డులు, పత్రాల అసలుదనం, భూమి హక్కులపై సమగ్రంగా విచారణ కొనసాగుతోంది. ఈ ఘటన కుటుంబ విలువలు, నమ్మకాలు ఎలా దెబ్బతింటున్నాయో ప్రతిబింబిస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఆస్తి కోసం తాత-మనవడు మధ్య చోటుచేసుకున్న ఈ వివాదం ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది.

## మంగపేట కార్యదర్శి సురేష్ చేసిన సేవలు చూసి ఉపాధి హామీ కూలీలు ఘన సన్మానం

**మంగపేట ఫీల్డ్ అసిస్టెంట్ దాసరి వెంకటేష్ ఆధ్వర్యంలో**



**మంగపేట మార్చి 30: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలంలో సోమవారం రోజున ఉదయం 8గంటల సమయం లో ఉపాధి హామీ మంగపేట ఫీల్డ్ అసిస్టెంట్ దాసరి వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ రోజు కూలీలు పోదుమూరు చెరువు లో పనిస్తున్నటువంటి ప్రదేశంలో మంగపేట కార్యదర్శి చేసిన అభివృద్ధి పనులు గుర్తుచేసుకొని కార్యదర్శికి సన్మానం చేద్దాం అనుకోని కార్యదర్శిని పిలిపించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఉపాధి హామీ కూలీలు మాట్లాడుతు మా వాడలాల్లో యే ప్రబులం ఉన్న అని చెప్పగానే మాకు నిదానంగా సమాధానం చెప్పి అక్కడ ఉన్నటువంటి పని చేపించే వారు మంగపేటకు కార్యదర్శి వచ్చి రెండున్నారా సంవత్సరాలలో ఉపాధి హామీ కూలీలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పని చేసిన దినాలకు పేమెంట్ వచ్చినవి ప్రతి గల్లీలో శుభ్రం చేపించే వారు మంగపేటలో కార్యదర్శి ఇంటింటికి తిరిగి మంచి నీళ్ల సమస్య ఎక్కడ ఉంది అక్కడ త్రాగు నీటి సమస్య లేకుండా చేశారు వాడలాల్లో సైడ్ డ్రైనేజీలు శుభ్రం చేపించే వారు వీధి లైట్స్ ఎక్కడ లేకపోయినా అక్కడ కరంటు లైట్స్ పెట్టించినరు పాలనా కాడ ఈ సమస్య ఉంది అని చెప్పగానే వెంటనే అ సమస్య తీర్చే వారు ఉపాధి హామీ కూలీలు కార్యదర్శి బదిలీ ఐ వెళు తున్నారు. అని ఉపాధి హామీ కూలీలు బాధపడడం జరుగుతుంది ఇలాంటి వ్యక్తి మా మంగపేటకు మరల త్వరలోనే రావాలి అని కోరుకుంటున్నారు మంగపేట సుభ్రంగా సస్యశ్యామలంగా ఉంది అంటే మంగపేట కార్యదర్శి సురేష్ గారి వలనే అని ఉపాధి హామీ కూలీలు మాట్లాడడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దాసుల కేశవరావు గుగ్గిళ్ల సురేష్ తోట తిరుపతి ఎర్రవుల రమేష్ దాసుల భాస్కర్ లంజపెల్లి చిన్న శ్రీను తిప్పన నారాయణ లిక్కి రమేష్ లక్ష్మీపతి దాసరి సమ్మయ్య మున్నాలాల్ ఖాదీర్ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 7 నుంచి బాలల సంరక్షణ కేంద్రాల తనిఖీలు ప్రారంభం




**హన్మకొండ, 30 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాలు (చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్స్) తప్పనిసరిగా కనీస ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. రవి స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఇన్‌స్పెక్షన్ కమిటీ, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులతో సమన్వయ, సమీక్షా సమావేశం జిల్లా సంక్షేమ అధికారి ఎం. విశ్వజ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ, కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న బాలబాలికలకు నాణ్యమైన వసతి, పోషకాహారం, విద్యా మరియు వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే టోల్ ఫ్రీ నంబర్లను కేంద్రాల్లో స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. ఏప్రిల్ 7 నుంచి 15 వరకు జిల్లాలో ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నడుస్తున్న అన్ని బాలల సంరక్షణ కేంద్రాలను అదనపు కలెక్టర్‌తో పాటు ఇన్‌స్పెక్షన్ కమిటీ సభ్యులు తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. ఈలోగా అన్ని సంస్థలు తమ వద్ద ఉన్న మౌలిక సదుపాయాలు, కనీస ప్రమాణాలు సంతృప్తికరంగా ఉండేలా చూసుకోవాలని, లేనిపక్షంలో కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంస్థల భవనాలకు సంబంధించిన ఫిట్నెస్ సర్టిఫికేట్లు, నీటి శుద్ధి (వాటర్ ప్యూరిఫికేషన్), శానిటేషన్ సర్టిఫికేట్లు సంబంధిత శాఖల నుంచి పొందేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ మాట్లాడుతూ, బాలల ఆరోగ్య వివరాల (హెల్త్ ప్రొఫైల్స్) కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో ఒకే విధమైన ఫార్మాట్ రూపొందించామని తెలిపారు. అన్ని సంస్థలు అదే విధానాన్ని అనుసరించి పిల్లల ఆరోగ్య వివరాలను నిర్వహించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి బాలల సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా బాలల పరిరక్షణ ఇన్‌చార్జి అధికారి ఎస్. ప్రవీణ్ కుమార్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం. మౌనిక, బాలసదనం సూపరింటెండెంట్ కళ్యాణి, జిల్లా ఇన్‌స్పెక్షన్ కమిటీ సభ్యులు సిస్టర్ సిరియాక్, సోషల్ వర్కర్ సంగి చైతన్య, ఔట్ రీచ్ వర్కర్లు విజయ్ కుమార్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగం తగ్గిద్దాం

**పర్యావరణాన్ని కాపాడుదాం**
**అడిషనల్ కలెక్టర్ ఎన్. రవి పిలుపు**






**హన్మకొండ, 30 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ నెమరుగొమ్ముల రవి పిలుపునిచ్చారు. సోమవారం జులైవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పర్యావరణ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్లాస్టిక్ సంచులు భూమి, నీరు, జీవవైవిధ్యంపై తీవ్రమైన దుష్ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. పర్యావరణ సమతుల్యత కాపాడాలంటే ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, బట్ట సంచులను విస్తృతంగా ఉపయోగించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులే సమాజానికి మార్గదర్శకులని, వారు ఇప్పటినుంచే మంచి అలవాట్లు అలవరచుకుంటే భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదుగుతారని చెప్పారు. అలాగే, విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్నత స్థాయికి చేరుకోగలరని, అందులో కులం లేదా ఆర్థిక పరిస్థితులు అడ్డంకులు కావని పేర్కొన్నారు. లక్ష్య సాధనకు క్రమశిక్షణ, పట్టుదల ముఖ్యమని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బట్ట సంచులు, స్కూల్ బ్యాగులు, పి.ఈ.టి డ్రెస్సులను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు ప్లాస్టిక్ వినియోగాన్ని నిరాకరించాలనే ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ మండల విద్యాశాఖ అధికారి జి. నెహ్రూ నాయక్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కోరుతూ జులైవాడ నుంచి డిఐజి బంగ్లా వరకు విద్యార్థులు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించిన తిమ్మరాజు పల్లి చిత్ర బృందం

**వరంగల్, 30 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

'తిమ్మరాజు పల్లి' చిత్ర యూనిట్ సభ్యులు సోమవారం హనుమకొండలోని ప్రసిద్ధ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన హీరో, హీరోయిన్లు ముందుగా వల్లభ గణపతిని దర్శించుకుని, అనంతరం అమ్మవారిని భక్తి శ్రద్ధలతో దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ముఖ్య అర్చకులు నాగరాజ్ శర్మ, ధర్మకర్త వీరన్న చిత్ర బృందానికి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. సినిమా విజయవంతం కావాలని అమ్మవారి ఆశీస్సులు కోరుతూ చిత్ర యూనిట్ సభ్యులు ప్రార్థనలు చేశారు.



## కేటీఆర్ నివాసంలో బీఆర్ఎస్ కీలక నేతల 'పొలిటికల్ బ్రేక్‌ఫాస్ట్'

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాజకీయాల్లో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. నార్సింగి సర్కిల్ పరిధిలోని పుప్పాలగూడలో ఉన్న జయభేరి టెంపుల్ ట్రీ విల్లాలో ఉన్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాసానికి బీఆర్ఎస్ కీలక నేతలు వెళ్లారు. కేటీఆర్ ఏర్పాటు చేసిన ఈ 'బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్' ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. హరీష్ రావు, జగదీశ్ రెడ్డి, మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు కృష్ణారావు, పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి తదితరులు కేటీఆర్ నివాసానికి వెళ్లారు. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాలు, అసెంబ్లీ, మండలిలో అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వస్తున్న ఆరోపణలు, సభలో ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఎలా తిప్పికొట్టాలనే అంశంపై నేతలు ఒక అవగాహనకు వచ్చినట్లు సమాచారం. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో పార్టీ శ్రేణులను ఎలా సమన్వయం చేయాలనే దానిపై కేటీఆర్ దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## ఆశా కార్యకర్తలకు కాంగ్రెస్ ఇచ్చిన 18,000 వేతన హామీని నిలబెట్టుకోవాలి

**సీఐటీయూ ఆధ్వర్యంలో జాతీయ రహదారి దిగ్బంధనం**
**సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొప్పుల రఘుపతిరావు**



**ఏటూరునాగారం మార్చి 30: జైభీమ్ న్యూస్**

అశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ )రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా సోమవారం రోజున ఏటూరునాగారం వై జంక్షన్ వద్ద మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం, ఏటూరునాగారం మండలాల కార్యకర్తలు బైట ఇంచి రాష్ట్ర ప్రభుత్వం పై నిరసన తెలియజేయటం జరిగింది. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వశీ ఆశా కార్యకర్తలకు 18,000 వేల వేతనం ఇస్తాం అని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చాక విస్మరించారని ఇచ్చిన హామీ అమలు చేయాలనీ చలో హైదరాబాద్ పిలుపు నిస్తే అక్రమ అరెస్టు లు చేయించ్చిందని ప్రభుత్వం మహిళలు అని కూడా చూడకుండా ఇండ్లల్లో చొరబడి అరెస్టులు చేయించారాని, శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న కార్యకర్తలను అరస్టులు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్భందీంచారాని మహిళల పట్ల ఇంత కర్కషంగా రేవంత్ సర్కార్ వ్యవహరించటం అమానుషం అని వారు మాట్లాడుతూ అన్నారు, ప్రభుత్వం పోలీస్ ల దూచర్య కు నిరశానగా ఈరోజు రాష్ట్ర వ్యాపితంగా ఆశా కార్యకర్తలు జాతీయ రహదారి పై నిరసన తెలుపుతున్నారని ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 18000 వేల వేతనం కోసం అసెంబ్లీ లో తీర్మానం చేసి అమలు చేయాలనీ, పని భారం తగ్గించాలని వారు మాట్లాడుతూ అన్నారు కార్మికుల పై స్కిం వర్కర్ల పై ప్రభుత్వ తీరు మారకపోతే సమ్మెకు పోవాల్సి వస్తుందని దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని వారు అన్నారు, ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎండీ దావుద్ పాల్గొని సంఘిభవం తెలియజేసారు.. సీఐటీయూ నాయకులు కట్ల నరసింహాచరి, మడే రవి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మడే శ్రావ్య ఆశా కార్యకర్తలు బోగ్గం సరిత. రాజ్యలక్ష్మి. సిహెచ్ నాగమణి. కే రజిత.యస్ స్వరూప. చంద్రవాని. దేవి. కుమారి లతో పాటు 200 మంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోశాలలో అగ్నిప్రమాదం

**మాజీ మంత్రి అరవింద లింబావాలి పునర్నిర్మాణానికి హామీ**



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

మార్చి 17న మహాదేవపుర నియోజకవర్గంలోని కన్నూర్ పంచాయతీ పరిధిలోని హోసూర్ బండే గోశాలలో సంభవించిన భారీ అగ్నిప్రమాదం వల్ల అపారమైన నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో, మాజీ మంత్రి అరవింద్ లింబావళి నేతృత్వంలో ఆదివారం రోజు పారిశుధ్య కార్యక్రమం నిర్వహించి, ఆ ప్రదేశాన్ని పునర్వ్యవస్థీకరించే పనులు చేపట్టారు. ఘటన జరిగిన అనంతరం ఘటనా స్థలాన్ని సందర్శించిన లింబావళి, మొదటి రోజు నుంచే సహాయక చర్యల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొనడాన్ని ప్రశంసించారు. మంటలను ఆర్పడం నుంచి శుభ్రపరిచే పనుల వరకు పంచాయతీ మాజీ సభ్యులు, కార్యకర్తలు నిరంతరాయంగా సేవలు అందించారని ఆయన అన్నారు. ఈ గోశాలను మహారాజ్ నిర్వహిస్తున్నారు. ఈ దుర్ఘటన దుండగుల పనే అయి ఉంటుందని అనుమానిస్తున్నారు. ఈ కేసును తీవ్రంగా పరిగణించిన పోలీసులు, నిందితులను త్వరగా పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అగ్నిప్రమాదంలో దెబ్బతిన్న రెండు పెద్ద షెడ్లను పునర్నిర్మించడానికి దాతలు ముందుకు రావడంతో పాటు, గోశాలకు భద్రతా గోడను నిర్మిస్తామని కూడా హామీ ఇచ్చారు. జనరేటర్ అవసరమని తెలియడంతో జైన సమాజానికి చెందిన యువత సహాయం చేయడానికి ముందుకు వచ్చారని ఆయన అన్నారు. ఈ గోశాలలో 1,100కు పైగా ఆవులు ఉన్నాయి, వాటిలో చాలా వరకు వధశాలల నుండి రక్షించబడినవే. గోసంపదను పరిరక్షించడం మనందరి కర్తవ్యం అని, తదుపరి అభివృద్ధి పనులకు తాను పూర్తి సహకారం అందిస్తానని లింబావళి అన్నారు. ఈ సందర్భంగా రూరల్ మండల అధ్యక్షుడు హెచ్. ఎస్. పిళ్ళప్ప, కన్నూర్ పంచాయత్ అధ్యక్షుడు అశోక్, నాయకులు చన్నసంద్ర చంద్రశేఖర్, కిట్టగనూర్ శ్రీనివాస్, మారుతికుమార్, కిషోర్, సుందర్, దొడ్డన్న, మహేష్, కార్యకర్తలు మరియు గో ప్రేమికులు పాల్గొన్నారు.

## శాసనమండలి వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్సీల నిరసన

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ శాసనమండలి వేదికగా రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. మంత్రి పొంగులేటి కుటుంబానికి చెందిన 'రాఘవ కన్‌స్ట్రక్షన్స్' శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా భారీ స్టోన్ క్రషర్‌ను నడుపుతోందని బీఆర్ఎస్ నేతలు కొన్ని రోజులుగా ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో, దీనిపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీలు శాసనమండలి భవనం వద్ద ఆందోళనకు దిగారు. మంత్రి తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించడంతో మండలి వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. 'మంత్రి పొంగులేటి రాజీనామా చేయాలి', 'అక్రమాలకు బాధ్యత వహించాలి', 'ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి' అంటూ రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మంత్రిపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఆయన ఆ పదవిలో కొనసాగే నైతిక అర్హత కోల్పోయారని ఎమ్మెల్సీలు మండిపడ్డారు. సభ్యులు ప్లకార్డులతో నిరసన తెలపడాన్ని మార్షల్స్ అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ప్లకార్డులను వెనక్కి తీసుకోవాలని మార్షల్స్ పదే పదే కోరినప్పటికీ, బీఆర్ఎస్ సభ్యులు వెనక్కి తగ్గలేదు. ఈ క్రమంలో మార్షల్స్, ఎమ్మెల్సీల మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రభుత్వం మార్షల్స్‌ను అడ్డం పెట్టుకుంటోందని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మీడియాతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మాట్లాడుతూ... ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

# "ముహూర్తం కోసం ఎదురు చూసే వరకు.. జీవితం వెళ్లిపోతుంది!"



పుట్టుక, మరణం – ముహూర్తం లేకుండా మనిషి ఈ లోకానికి రాకపోవడానికి ఎవరూ ముహూర్తం చూసుకోలేదు. వెళ్ళిపోవడానికి కూడా ఎవరూ పంచాంగం చుట్టు తిరగరు. పుట్టుక, మరణం సహజమైనవి -- సమయానికి జరిగే సహజ ప్రక్రియలు.కానీ ఈ రెండింటి మధ్యనున్న జీవితాన్ని మేము అనవసరమైన బంధల్లో పెట్టుకున్నాం. "ఏది చేసినా శుభముహూర్తం చూసి చేయాలి" అనే ఆచారం, నిజానికి మన ముందడుగులకు అడ్డంకిగా మారింది.

**"జీవితాన్ని ముహూర్తాలు కాకుండా నిర్ణయాలు తీర్చిదిద్దుతాయి."**

ముహూర్తం మనం వేసుకున్న సంకెళ్లు సంస్కృతి, సంప్రదాయాలు మన జీవనంలో భాగమే. కానీ వాటి పేరుతో మన అడుగులను ఆపేయడం సరైంది కాదు. ఉద్యోగం ప్రారంభించడానికీ ఎదురు చూడడం చదువు మొదలు పెట్టడానికీ ఆలస్యం చేయడం ఆరోగ్యం కోసం కసరత్తు మొదలు పెట్టడానికీ మరో రోజు కోసం ఎదురు చూడడం ఇవన్నీ సమయాన్ని వృథా చేస్తున్న సంకెళ్లు మాత్రమే.

**"సమయం ఎవరి కోసం ఆగదు, అవకాశాలు ఎదురు చూడవు."**

విజయాన్ని ముహూర్తం నిర్ణయించదు జీవిత విజయాలు పంచాంగం ఆధారంగా రాలేదు,ఎంత కష్టపడ్డావో, ఎంత నమ్మకంతో ముందడుగు వేసావో ఎంత పట్టుదలతో నిలబడావో ఇవి మాత్రమే ఫలితాన్ని ఇస్తాయి. ఒక విద్యార్థి రాత్రింబవళ్లు చదివితే అతని ఫలితాలు మారతాయి. ఒక వ్యాపారి ధైర్యంగా పెట్టుబడి పెడితే, కొత్త ఆలోచనలు ప్రయత్నిస్తే అతని స్థాయి మారుతుంది. విజయం మన శ్రమతో వస్తుంది, ముహూర్తంతో కాదు.

**చరిత్రలో నిలిచిన పాఠాలు**

ఎడిసన్ – వెయ్యి సార్లు విఫలమైనా దీపం వెలిగించాడు. ముహూర్తం కాదు, పట్టుదల అతని ఆయుధం. రైట్ బ్రదర్స్ – మానవుడు ఆకాశంలో ఎగరగలడని నిరూపించారు. జ్యోతిష్కుడి చెప్పిన శుభసమయం కాదు, తమ నమ్మకం వారిని ముందుకు నడిపింది. అబ్దుల్ కలాం – చిన్న పట్టణంలో పేపర్లు అమ్మిన బాలుడు, కృషితో "భారత మిస్సైల్ మాన్" అయ్యాడు. ఆయన జీవితమే చెబుతోంది – నిజమైన ముహూర్తం కష్టమే.

**"చరిత్రలో నిలిచినవారు సమయాన్ని పట్టుకున్నారు, ముహూర్తాన్ని కాదు."**

యువతలో ఎదురుచూపు అలవాటు ఈ రోజుల్లో యువతలో ఒక పెద్ద సమస్య – ఆలస్యం చేయడం. రేపటి నుండి చదువుతాను అని అనుకోవడం వచ్చే నెల జిమ్ మొదలుపెడదాం అనుకోవడం మంచి రోజు కోసం కొత్త పనిని వాయిదా వేయడం ఇలా వాయిదా వేసే ప్రతి రోజు, విజయానికి దూరం చేస్తుంది. ఆలోచనలో ధైర్యం లేకపోతే, ముహూర్తం కోసం ఎదురు చూడడం మాత్రమే మిగిలిపోతుంది. నిజమైన ముహూర్తం నువ్వే నువ్వు లేచి చేసే ప్రయత్నమే శుభం. మొదటి అడుగు శుభం. మొదటి ప్రయత్నం శుభం. ఓటమి తర్వాత మళ్లీ లేచే ధైర్యం శుభం. "జీవితాన్ని మార్చేది పంచాంగం కాదు, నీ పట్టుదల."మన సంకల్పమే మనకు శుభఫలితాలు ఇస్తుంది. నిజమైన ముహూర్తం మన కళ్లలోని కాంతి, మన చేతుల కష్టం, మన గుండె ధైర్యం.

**సమాజంలో కావలసిన మార్పు**

మన సంప్రదాయాలను గౌరవించడం తప్పు కాదు. కానీ వాటిని జీవితానికి అడ్డంకిగా మార్చుకోవడం మాత్రం తప్పు. శుభముహూర్తం కోసం వృథా చేసే సమయం ? ఆ సమయాన్ని నేర్చుకోవడానికి, ముందుకు సాగడానికి ఉపయోగిస్తే విజయం వస్తుంది. యువత ప్రతి అడుగు ధైర్యంగా వేస్తే సమాజం మొత్తం మారుతుంది. "ఒక తరం సమయాన్ని సరిగ్గా ఉపయోగిస్తే, వచ్చే తరాల భవిష్యత్తు వెలుగుతుంది."


జననం – ముహూర్తం లేదు.

మరణం – ముహూర్తం లేదు.

అయితే మధ్యలో ఎందుకు అంతా ముహూర్తమే?

**యువతకు నా పిలుపు:**

"నీ కష్టం, నీ పట్టుదల, నీ ఆత్మవిశ్వాసమే నీ శుభముహూర్తం. వాటిని వృథా చేయకు. ప్రతి క్షణాన్ని పట్టుకొని ముందుకు సాగు." "సమయం మనకు ఇచ్చిన దేవుని వరం; దాన్ని వృథా చేయకపోవడమే నిజమైన ముహూర్తం."



శ్రీకాంత్ హన్మకొండ,
జై భీమ్ న్యూస్ రిపోర్టర్

## అక్రమ అరెస్టులతో ఆదివాసుల ఉద్యమాన్ని ఆపలేరు

**మంగపేట మండల ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు**

**మంగపేట మార్చి 30: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో కొమరం భీమ్ విగ్రహం వద్ద ఆదివాసి ప్రజా సంఘాలు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా మహబూబాబాద్ జిల్లా లో గూడూరు వస్తున్నా క్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ దారం రమేష్ ముక్తిరాజు మహబూబాబాద్ జిల్లా కమిటీ నిర్మాణం కోసం వెళ్తున్న సమయంలో, బయ్యారం పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారు ఆదివాసి సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆదివాసుల హక్కులను అణచివేయడం, వారి గొంతును నొక్కివేయడం దురదృష్టకరం. ఈ విధమైన చర్యలు ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజల్లో అనుమానాలు కలిగిస్తాయి.ఆదివాసుల హక్కులను కాలరాయడానికి జరుగుతున్న కుట్రలను తక్షణమే ఆపాలి. అక్రమ అరెస్టులను వెంటనే రద్దు చేసి, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం ప్రజా ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా పాకిస్తాన్ లో ఉన్నామా అంటున్న తాటి నాగరాజు ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ అధికార ప్రతినిధి కోరెం మొగిలి, మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలేం సుధాకర్, ఉపాధ్యక్షులు ఆక తిరుమలరావు, సలహాదారులు చాద హరిబాబు,పున్నెం రాములు, జిల్లా కార్యదర్శి పెద్దల రాంబాబు, జిల్లా నాయకులు తాటి సునీల్, తుడుం దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు పున్నెం



ప్రశాంత్, తుడుం దెబ్బ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ తోలేం రామకృష్ణ, మన్య సీమ మండల నాయకులు జబ్బ నరేష్, తుడుం దెబ్బ సీనియర్ నాయకులు ఎట్టి సారయ్య, మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండలం ప్రధాన కార్యదర్శి కొమరం రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ నాయకుల గొప్ప వీరయ్య జోలికొస్తే ఊరుకునేదే లేదు

**ఆదివాసి ప్రజా సంఘాలు జేపసీ మంగపేట మండల అధ్యక్షులు పోలెబోయిన ఆదినారాయణ**

**మంగపేట మార్చి 30: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలంలో ఈ రోజు విలేకర్లతో ఆదివాసి ప్రజా సంఘాలు జేఏసీ మండల అధ్యక్షులు పోలేబోయిన ఆదినారాయణ మాట్లాడుతు 5త్ షెడ్యూల్డ్ ప్రాంతమైన మంగపేట మంగపేట మండలంలో ఆదివాసీ హక్కుల కోసం ఏజెన్సీ చట్టాల కోసం నిరంతరం పోరాడుతున్న మాన్యసీమ పరిరక్షణ సమితి (డోలుదెబ్బ) రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య. ఆదివాసీ చట్టాలకు కొంతమంది ఆదివాసులు కొంతమంది గిరిజనేతర్లతో కలసిపోయి ఆదివాసీ చట్టాలకు విరుదంగా పనిచేస్తున్నారు ఏజెన్సీ ప్రాంతంలో ఉండబడిన 1359 పస్లీ ఆదివాసీ గిరిజన చట్టాలు ప్రకారం గిరిజనేతర్లు నిషేధిపబడ్డారు, అలాంటి వారు ఆదివాసీ గిరిజనుల మీద పెత్తనం చేసుడు మానుకోవాలి. మాన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య మీద లేని పోనీ నిందేలు వేస్తే ఊరుకునేది లేదు. గొప్ప వీరయ్య మా ఆదివాసీ గిరిజన చట్టాలా కొరకు గిరిజనుల పట్టా భూములకొరకు మాట్లాడుతున్నారు అని గిరిజనేతరులు మాట్లాడుడు సభాబు కాదు అంబెడ్కర్ అందరికి వాడు కానీ కొందరి వాడు కాదు కొంతమంది అంబేద్కర్ సంఘం అని చెప్పి కొంతమంది నాయకులు తెలిసి తెలియని మాటలు మాట్లాడుట మానుకోవాలి లేకుంటే వారికీ తగిన గుణపాఠం చెప్పుతాము భూమి లేకున్న పట్టాలు చేసుకున్నారు ఆ పట్టాల పేరుమీద బోర్లు శాంక్షన్ చేపించుకున్నారు అన్ని మాకు తెలుసు. గొప్ప వీరయ్య 1/59,1/70 షెడ్యూల్డ్ ఏజెన్సీ ప్రాంతం లో గిరిజనులకు ఉన్న చట్టాల గురించి మాట్లాడుతే గిరిజనేతర్లకు నచ్చట్టడం లేదు. మా హక్కులు మా చట్టాల గురించి మా గిరిజనుల గురించి మాకు జరిగిన అన్యాయాల గురించి తెలిసిన వ్యక్తి గొప్ప వీరయ్య ఒకరు. గిరిజనేతరులు కొంతమంది గొప్ప వీరయ్య ఉద్యోగం చేసుకుంటూ ఎల్ టి ఆర్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని కొంతమంది గిరిజనేతరులు అది నిజ నిజాలు ఏమిటో రుజువు చేయాలి అంటే""" అవినీతి నిరోధ శాఖ ""తరుపున రుజువు నీ దగ్గర ఆధారాలు ఉంటే నిరూపించాలి. చెయ్యకపోతే వారికి తగిన గుణపాఠం చెప్పడం జరుగుతుంది. కొమరం భీమ్ బిర్సముండా సమ్మక్క సారక్కల పోరాట ఫలితమే ఆదివాసి గిరిజన చట్టాలు అమలు అయినాయి. ఆ చట్టాల ప్రకారం మేము మాట్లాడుతున్నాం. గొప్ప వీరయ్య ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదు తీసుకున్నాడు అని మాట్లాడుతున్నటువంటి కొంతమంది



గిరిజనేతరులు చర్చకు రావాలి నిరూపించాలి. ఆదివాసి గిరిజనులు చర్చకు సిద్ధం. ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఆదివాసి హక్కుల కోసం అప్పుడు పోరాడినటువంటి కుమురం భీం ఇప్పుడు ఆదివాసి గిరిజన చట్టాల కోసం గిరిజన హక్కుల కోసం పోరాడుతున్నటువంటి గొప్ప వీరయ్య మీద లేని పోనీ ఆరోపణలు వేస్తే ఒక్కొక్కరికి తగిన గుణపాఠం చెప్పడం. మా ఆదివాసీ ప్రజా సంఘాలు తరుపున హెచ్చరిక జారీ చేస్తున్నా.పత్రిక ప్రకటన

# నారాయణ పాఠశాలలో ఘనంగా కిడ్స్ పట్టభద్రుల దినోత్సవం




**కాజీపేట, 30 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాజీపేటలో ఉన్న నారాయణ పాఠశాలలో కిడ్స్ విద్యార్థుల పట్టభద్రుల దినోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. చిన్నారుల విద్యా ప్రస్థానంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా భావించే ఈ వేడుక పాఠశాల ప్రాంగణంలో ఆనందోత్సాహాల నడుమ సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జోనల్ డీజీఎం రిజ్వానా ఇమ్రాన్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రీస్కూల్ దశలో "ఆటల ద్వారా నేర్చుకోవడం" అనే పద్ధతిలో అభ్యసించిన చిన్నారులు ఇకపై క్రమబద్ధమైన విద్యా విధానంలోకి అడుగుపెడుతున్న ఈ సందర్భం ఎంతో కీలకమని తెలిపారు. ఈ పట్టభద్రుల దినోత్సవం ద్వారా విద్యార్థుల్లో తమ సాధనపై గర్వభావం పెంపొందుతుందని, భవిష్యత్ విద్యా ప్రయాణానికి ఇది బలమైన పునాది వేస్తుందని అన్నారు. ఇంకా, చిన్నారులలో విద్యా ప్రాథమిక అంశాలతో పాటు సామాజిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయంతో నిర్వహించే ఈ కార్యక్రమాలు విద్యాసంస్థలు మరియు కుటుంబాల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తాయని ఆమె వివరించారు. అనంతరం ప్రీ స్కూల్ విద్యను పూర్తి చేసి ప్రాథమిక విద్యలోకి ప్రవేశిస్తున్న చిన్నారులకు ప్రత్యేకంగా క్యాప్ అండ్ గౌన్ ధరింపజేసి, పట్టభద్రుల సర్టిఫికెట్లను డీజీఎం రిజ్వానా ఇమ్రాన్ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ తేజావత్ అనితలు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారుల ఆనందం, తల్లిదండ్రుల గర్వభావం అక్కడి వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చాయి. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ముఖ్యంగా నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రతిభకు ప్రేక్షకులు హర్షధ్వానాలతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఈ-కిడ్స్ కోఆర్డినేటర్ శిరీష, కోఆర్డినేటర్లు ఆకుల సాయికృష్ణ, శ్యామల, ఆర్ఎస్‌టి లఖపతి, అకడమిక్ డీన్ బండి రాకేష్, విపీలు మౌనిక, అనూష, ఏఓ గుంపుల చేరాలు, పీఈటీ ఘనశ్యాం, ఆపరేటర్ హ్యారీరాజన్, ఉపాధ్యాయులు రేవతి, సునీత, దివ్య, రమ, వీణకుమారి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు హాజరై తమ పిల్లల విజయాలను ఆనందంగా వీక్షించారు. మొత్తంగా, ఈ పట్టభద్రుల దినోత్సవం చిన్నారుల విద్యా ప్రయాణంలో ఒక మధురమైన గుర్తుగా నిలిచింది.

## ఉద్యమ వీరులకు న్యాయం ఎప్పుడు?

**అసెంబ్లీలో విజయశాంతి ఆవేదన**

**హామీల అమలుపై ప్రభుత్వానికి అల్టిమేటం**

**హైద్రాబాద్, 30 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాల పణంగా పోరాడిన ఉద్యమకారుల పరిస్థితి దయనీయంగా మారిందని, వారికి న్యాయం చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఎమ్మెల్సీ విజయశాంతి రాష్ట్ర అసెంబ్లీలో తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారుల సమస్యలను అత్యవసర అంశంగా తీసుకుని తక్షణ చర్యలు చేపట్టాలని ఆమె గట్టిగా డిమాండ్ చేశారు. ఉద్యమ సమయంలో ఇచ్చిన కీలక హామీలైన 250 గజాల ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం, నెలకు రూ.4,000 పింఛన్, రూ.10 లక్షల ఆరోగ్య భీమా వంటి వాగ్దానాలు ఇప్పటికీ అమలు కాలేదని ఆమె మండిపడ్డారు. రాష్ట్ర నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన వారిని నిర్లక్ష్యం చేయడం అన్యాయం మాత్రమే కాక చరిత్రపరమైన తప్పిదమని పేర్కొన్నారు. "ఉద్యమం సమయంలో రోడ్లపై పోరాడినవారు నేడు జీవనోపాధి కోసం కష్టాలు పడటం బాధాకరం. వారి త్యాగాలను గౌరవించాలంటే మాటలు కాదు---చర్యలు కావాలి" అని విజయశాంతి స్పష్టం చేశారు. ఉద్యమకారుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బందులు పడుతున్నాయని, వారిలో చాలామంది ఇంకా గుర్తింపు కోసం తిరుగుతున్నారని ఆమె వివరించారు. ఉద్యమకారుల వివరాలను సమగ్రంగా సేకరించి, అర్హులైన వారికి తక్షణంగా లబ్ధులు అందించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఇప్పటికే ఆలస్యం జరిగిన నేపథ్యంలో మరింత ఆలస్యం చేస్తే ప్రజల్లో అసంతృప్తి పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ అంశంపై ప్రతిపక్ష సభ్యులు కూడా విజయశాంతి అభిప్రాయాలకు మద్దతు తెలుపుతూ ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక విధానం రూపొందించి, అమలు తేదీలతో కూడిన కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని సభలో సూచనలు వచ్చాయి. ప్రస్తుతం ఉద్యమకారుల సమస్యలు మరోసారి రాజకీయ అజెండాలో ప్రధానాంశంగా మారాయి. ప్రభుత్వం ఇక ఆలస్యం చేయకుండా స్పష్టమైన నిర్ణయం తీసుకుని హామీలను అమలు చేస్తేనే ఉద్యమ వీరులకు న్యాయం జరిగినట్లవుతుంది. లేదంటే ఇది ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే అంశంగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి దిశగా భారీ అవకాశాలు

**హనుమకొండలో డ్రైవర్ కమ్ ఓనర్ పథకం అమలు**

**హన్మకొండ, 30 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**




నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. హనుమకొండ జిల్లాలో డ్రైవర్ కమ్ ఓనర్ పథకం (ప్రయాణం)ను 2025-26 ఆర్థిక సంవత్సరంలో అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ పథకం ద్వారా పేద వర్గాలకు చెందిన యువతకు ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నిర్ణయించారు. పథకం కింద గ్రామీణ ప్రాంతాలకు చెందిన అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాలకు రూ.2.00 లక్షలు మించకూడదు. అభ్యర్థులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. వయస్సు 21 నుండి 50 సంవత్సరాల మధ్య ఉండాలి. ఈ పథకం ద్వారా ఎలక్ట్రిక్ టూ వీలర్ కొనుగోలుకు రూ.1 లక్ష వరకు, ఈ-ఆటో లేదా ప్యాసింజర్ వాహనాల కొనుగోలుకు రూ.3 లక్షల వరకు సబ్సిడీ అందించబడుతుంది. అదనంగా సోలార్ పవర్ సదుపాయాలకు కూడా ప్రభుత్వం సహాయం అందించనుంది. అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, బ్యాంక్ ఖాతా వివరాలు వంటి పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తు ప్రక్రియ మార్చి 31, 2026 నుండి ప్రారంభమై ఏప్రిల్ 8, 2026 వరకు కొనసాగుతుంది. అభ్యర్థులు అధికారిక ఓబీఎంఎంఎస్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడంతో పాటు, సంబంధిత ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు లేదా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జిడబ్ల్యూఎంసి) కార్యాలయాలకు సమర్పించాలి. జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ యువత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి సాధించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## పిల్లల చదువే చిరునవ్వుకు మార్గం

**వలస కార్మికుల పిల్లలకు విద్యా కిట్లు పంపిణీ**






**వరంగల్, 30 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

పిల్లలకు సరైన విద్య అందించినప్పుడే వారి ముఖాల్లో నిజమైన చిరునవ్వును చూడగలమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. సోమవారం వరంగల్ ఫోర్ట్ మండలంలోని గుంటూరు పల్లి మండల ప్రాథమిక పాఠశాలలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, వరంగల్ పోలీస్ కమిషనరేట్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇటుక బట్టీలలో పనిచేస్తున్న వలస కార్మికుల పిల్లలకు విద్యా సామాగ్రి, యూనిఫార్మ్‌ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం నిర్వహించే ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాల ద్వారా స్కూల్‌కు దూరంగా ఉన్న పిల్లలను గుర్తించి వారికి విద్య అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ క్రమంలోనే వివిధ రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చిన వలస కార్మికుల కుటుంబాలకు చెందిన 120 మంది బాలలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించామని చెప్పారు. ఈ పిల్లలకు విద్యలో వెనుకబడకుండా ఉండేందుకు ప్రత్యేక ఉపాధ్యాయులను ఏర్పాటు చేయడంతో పాటు యూనిఫార్మ్‌లు, పుస్తకాలు, బ్యాగులు వంటి అవసరమైన సామగ్రిని ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ సహకారంతో అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పోలీస్ శాఖ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, ఎఫ్ఎంఎం సంస్థ ప్రతినిధులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో భాగంగా పిల్లలతో ముఖాముఖి నిర్వహించిన కమిషనర్, వారి చదువు, భవిష్యత్ లక్ష్యాలపై మాట్లాడి ప్రోత్సహించారు. పిల్లల రక్షణ, భద్రతతో పాటు విద్య అందించడం చట్టపరమైన బాధ్యత అని, ప్రతి ఒక్కరూ దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ మాట్లాడుతూ పిల్లల సంరక్షణలో అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. అదనపు డీసీపీ ఎన్. రవి మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు కఠిన చట్టాలు అమల్లో ఉన్నాయని, పిల్లలను పనిలో పెట్టుకునే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మామునూరు ఏసీపీ వెంకటేష్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ జే. శ్యాంసుందర్, ఎస్ఐ సుధాకర్, గుంటూరు పల్లి సర్పంచ్ శ్రీకాంత్, ఉపసర్పంచ్ దండ నరేష్, ఎఫ్ఎంఎం సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు, ఐజేఎం ప్రతినిధులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 120 మంది పిల్లలకు విద్యా కిట్లు, యూనిఫార్మ్‌లు మరియు ఇతర అవసరమైన సామాగ్రిని అందజేశారు.

## జనగణన కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలి: డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి





**ములుగు, 30 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

జనగణన-2027 మొదటి విడతలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జనగణన సంచాలకులు భారతి హోళీకేరి సూచించారు. సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా జనగణన అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జనగణన, ఇండ్ల గణన, మ్యాప్ తయారీ, ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్ల నియామకంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇండ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులందరూ పూర్తి అవగాహనతో పని చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి గణన చేపట్టాలని సూచించారు. దేశంలో తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 11 నుండి జూన్ 9 వరకు ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని పేర్కొన్నారు. సన్నాహక చర్యలను ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించాలని, గణన ప్రక్రియ నిరాటంకంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలాల వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేపట్టాలని, ప్రతి 300 ఇళ్లకు లేదా 750--800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్‌ను నియమించాలని తెలిపారు. హౌస్ లిస్టింగ్ బ్లాకులను సిద్ధం చేసి క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, జిల్లాలో జనగణన-2027 మొదటి విడత ఇండ్ల గణన కార్యక్రమాన్ని సమన్వయంతో సక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, సూపరిండెంట్ మంజుల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీలపై సస్పెన్షన్ వేటు వేసిన మండలి చైర్మన్

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ శాసనమండలిలో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలను మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సభ నుంచి సస్పెండ్ చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లక్ష్యంగా ప్రతిపక్షం చేపట్టిన నిరసన చివరకు సభ్యుల బహిష్కరణకు దారితీసింది. సభ ప్రారంభం కాగానే బీఆర్ఎస్ సభ్యులు మంత్రి పొంగులేటి వ్యవహారంపై చర్చకు పట్టుబట్టారు. చైర్మన్ అనుమతించకపోవడంతో సభ్యులందరూ ఒక్కసారిగా పోడియం వద్దకు దూసుకువెళ్లారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలను అడ్డుకున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల తీరుపై మండలి చైర్మన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యులు సీట్లలోకి వెళ్లాలని పదే పదే విజ్ఞప్తి చేసినా వినకపోవడంతో సభలో గందరగోళం నెలకొంది. పోడియం వద్ద ఆందోళన చేస్తున్న సభ్యులను అడ్డుకునేందుకు మార్షల్స్ రంగంలోకి దిగారు. ఈ క్రమంలో మార్షల్స్ - బీఆర్ఎస్ ఎమ్మెల్సీల మధ్య తీవ్ర స్థాయిలో తోపులాట చోటుచేసుకుంది. సభ్యుల ప్రవర్తన సభా నియమావళికి విరుద్ధమని భావించిన చైర్మన్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు అందరినీ ఒకరోజు పాటు సభ నుండి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. సస్పెన్షన్ వేటుకు గురైన వారిలో మధుసూదనాచారి, రవీందర్‌రావు, దేశపతి శ్రీనివాస్, ఎల్. రమణ, యాదవరెడ్డి, సుంకరి రాజు, నవీన్‌కుమార్‌రెడ్డి, మధుసూదన్, వాణీదేవి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎం.కోటిరెడ్డి ఉన్నారు. సస్పెన్షన్ అనంతరం బయటకు వచ్చిన సభ్యులు మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్షం గొంతు నొక్కేందుకు ప్రభుత్వం కుట్ర పన్నిందని మండిపడ్డారు. మంత్రిపై వస్తున్న తీవ్రమైన ఆరోపణల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఈ సస్పెన్షన్ డ్రామా ఆడారని ఆరోపించారు. తాము సస్పెన్షన్లకు భయపడబోమని, ప్రజా క్షేత్రంలో మంత్రి అక్రమాలను ఎండగడతామని స్పష్టం చేశారు.

## వారు లేకపోతే ఈరోజు తెలంగాణలో ముఖ్యమంత్రులు, మంత్రులు ఉండేవారా?: విజయశాంతి

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రం కోసం తెగించి పోరాడిన ఉద్యమకారులు లేకపోతే, ఈరోజు రాష్ట్రంలో ముఖ్యమంత్రి కానీ, మంత్రులు కానీ ఉండేవారా అని శాసనమండలి ఎమ్మెల్సీ విజయశాంతి ప్రశ్నించారు. రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమించిన వారి తరఫున విజయశాంతి మండలిలో తన గళం వినిపించారు. పదవుల కంటే ముందు ఉద్యమకారుల త్యాగాలను గుర్తించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు వివిధ సందర్భాలలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యమకారులను ఆదుకోవడం ప్రభుత్వం బాధ్యత అన్నారు. ఉద్యమకారుల విషయంలో ఈ ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తిస్తే, కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలుస్తుందని అన్నారు. లేదంటే చారిత్రక తప్పిదంగా మిగిలిపోతుందని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులను గుర్తించి, వారికి తగిన గౌరవం, పునరావాసం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# వేసవి వడగాల్పులపై అప్రమత్తంగా ఉండాలి






కలెక్టర్ డా. సత్య శారద

**వరంగల్, 30 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

వేసవి కాలంలో పెరుగుతున్న వడగాల్పుల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో "వేసవి వడగాల్పుల కార్యాచరణ ప్రణాళిక-2026"పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి శాఖ తమ పరిధిలో అమలు చేయాల్సిన కార్యక్రమాలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా, వైద్య సేవలు, విద్యుత్, పశుసంవర్ధక, మున్సిపల్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హీట్ వేవ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అవసరమైన ప్రాంతాల్లో నీడ ఏర్పాట్లు, చలువేంద్రాలు ఏర్పాటు చేసి తాగునీటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) గణేష్, జెడ్పీ సీఈవో రాంరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సుమ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వరంగల్‌కు కేంద్ర విద్యాసంస్థలు పెంచాలి

**లోక్‌సభలో ఎంపీ కడియం కావ్య డిమాండ్**



**న్యూఢిల్లీ, 30 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్‌లో కేంద్ర ఉన్నత విద్యాసంస్థల కొరతపై లోక్‌సభలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య గళమెత్తారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఉన్నత విద్యాసంస్థల కేటాయింపులో అన్యాయం జరుగుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పార్లమెంట్‌లో జరిగిన ప్రశ్నోత్తర సమయంలో ఎంపీ కడియం కావ్య రాష్ట్రంలో ఉన్న కేంద్ర ఉన్నత విద్యాసంస్థల (హెచ్ఈఐస్) సంఖ్య, వరంగల్‌లో వాటి పరిస్థితి, 2023-25 మధ్య మౌలిక వసతులు, పరిశోధన గ్రాంట్లు, డిజిటల్ లెర్నింగ్‌కు కేటాయించిన నిధులపై వివరాలు కోరారు. అలాగే ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి (జిఈఆర్), విద్యార్థుల నమోదు గణాంకాలు, కేంద్ర పథకాల కింద స్కాలర్‌షిప్ లబ్ధిదారులు, పరిశోధన మరియు నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై కేంద్రం తీసుకుంటున్న చర్యలను ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమాధానమిస్తూ తెలంగాణలో కేవలం 9 కేంద్ర ఉన్నత విద్యాసంస్థలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గంలో ఒక్క నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నీట్) మాత్రమే ఉన్నదని వెల్లడించారు. దీనిపై స్పందించిన ఎంపీ కడియం కావ్య, రాష్ట్రంలో 35 కేంద్ర విద్యాలయాలు ఉండగా వరంగల్‌కు కేవలం ఒక్కటే కేటాయించడం కేంద్ర వైఖరిని ప్రతిబింబిస్తోందని విమర్శించారు. తెలంగాణలో ఉన్నత విద్యలో నమోదు నిష్పత్తి దేశ సగటు కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, కేంద్ర స్థాయి సంస్థలు తగినంతగా లేకపోవడం వల్ల యువత నష్టపోతున్నారని తెలిపారు. వరంగల్‌లో 1.65 లక్షలకుపైగా విద్యార్థులు ఉన్నప్పటికీ, కేంద్ర విద్యాసంస్థల విస్తరణ జరగకపోవడం బాధాకరమని ఆమె పేర్కొన్నారు. నీట్ వరంగల్‌కు కేటాయించిన రూ.64.38 కోట్ల నిధులు సరిపోవని, కొత్త కేంద్ర విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న పథకాలు కేవలం కాగితాలపైనే కాకుండా భౌతికంగా సంస్థల రూపంలో కనిపించేలా చర్యలు తీసుకోవాలని, వరంగల్ వంటి అర్బన్-రూరల్ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం విద్యా రంగంలో సమానత్వాన్ని పాటించాలని ఎంపీ కడియం కావ్య స్పష్టం చేశారు.

## జమాల్ పురం గ్రామంలో 33/11 కెవి సబ్ స్టేషన్ స్థలం మార్చాలని కలెక్టర్‌కు గ్రామస్తుల వినతి



**జై భీమ్ న్యూస్ పర్వతగిరి మార్చి 30**

వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలంలోని జమాల్ పురం గ్రామానికి మంజూరైన 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ స్థలంపై గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రతిపాదిత స్థలాన్ని మార్చాలని కోరుతూ గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సోమవారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వడ్లకొండ ఎల్ల గౌడ్, జంగిలి బాబు, జిల్లా కనకయ్య, జిల్లా వెంకటేశ్వర్లు తదితరులు కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుతం సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎంపిక చేసిన ప్రదేశం తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల మరియు కళాశాల సమీపంలో ఉండటంతో పాటు, నీరు నిలిచే ప్రమాదం ఉన్న ప్రాంతమని వారు తెలిపారు. గతంలో ఇదే ప్రదేశంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టలేకపోయిన కారణం కూడా నీరు నిలిచే సమస్యేనని గుర్తు చేశారు. అలాంటి ప్రాంతంలో సబ్ స్టేషన్ నిర్మిస్తే భవిష్యత్తులో సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ స్థలాన్ని ఎస్టీ హాస్టల్ క్రీడా ప్రాంగణం, నర్సరీ అభివృద్ధి వంటి అవసరాలకు వినియోగించుకోవచ్చని సూచించారు. దానికి బదులుగా గ్రామంలోని డంపింగ్ యార్డ్ పక్కన ఉన్న ఎత్తైన ప్రభుత్వ భూమి సబ్ స్టేషన్ నిర్మాణానికి అనుకూలమని పేర్కొన్నారు. అలాగే 272 సర్వే నెంబర్‌లో కూడా ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, ఆ ప్రాంతాన్ని పరిశీలించాలని కోరారు. రెండు ప్రదేశాలు ప్రభుత్వ భూములేనని, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సరైన ప్రణాళికతో నిర్ణయం తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై జిల్లా అధికారులు సమగ్రంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అన్నారం గ్రామంలో టీడీపీ జెండా స్థలంపై అక్రమ నిర్మాణాలు

**జై భీమ్ న్యూస్ /పర్వతగిరి మార్చి 30**

స్థానిక టీడీపీ సీనియర్ నేత లూనవత్ బిక్షనాయక్ ఆరోపించరు. పర్వతగిరి మండల కేంద్రం అన్నారం గ్రామానికి చెందిన వజినేపల్లి నారాయణ 35 సంవత్సరాల క్రితం జెండా గద్దె కోసం విరాళంగా ఇచ్చిన స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించి, గ్రామపంచాయతీ అనుమతి లేకుండా రెండు గదులు నిర్మించారని వారు తీవ్ర స్థాయిలో ఆరోపించారు. గ్రామానికి చెందిన మోటపోతుల రాములు, సురేష్, సారంగపాణి కలిసి జెండా గద్దెను తొలగించి మరిన్ని గదులు నిర్మించేందుకు కూడా ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. విద్యుత్ శాఖ అనుమతి లేకుండానే మీటర్ ఏర్పాటు చేశారని కూడా విమర్శించారు. ఈ అంశంపై తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు, అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని డిమాండ్ చేశారు. అదే స్థలంలో భవిష్యత్తులో ప్రయాణికుల కోసం బస్టాండ్ షెడ్ ఏర్పాటు చేస్తామని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు జనగాం లక్ష్మణ్ రామసాని కృష్ణ, గొల్లపెల్లి మహేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.





## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రెండు ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు విజయవంతం





**హనుమకొండ, 30 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రజల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం హనుమకొండలోని సోమిడి పట్టణ ఆరోగ్య కేంద్రం, వడ్డేపల్లి ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించబడ్డాయి. సోమిడి పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన శిబిరాన్ని 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రవీందర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం చేపడుతున్న ఈ ప్రత్యేక వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిపుణులచే పరీక్షలు, ల్యాబ్ టెస్టులు నిర్వహించడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించవచ్చన్నారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ, స్త్రీ వైద్యులు, జనరల్ ఫిజీషియన్‌లు, ఎముకల వైద్యులు, పిల్లల వైద్యులు, దంత మరియు కంటి వైద్య నిపుణులు సేవలు అందిస్తున్నందున ఈ శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ శిబిరంలో మొత్తం 143 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి విజయశ్రీ రజాలి, వైద్యాధికారి డాక్టర్ అనితతో పాటు ఎంజీఎం, సీకేఎం, జీఎంహెచ్ ఆసుపత్రుల వైద్యులు పాల్గొన్నారు. అలాగే వడ్డేపల్లి పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలోని హోమియో డిస్పెన్సరీ ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని హనుమకొండ జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానికంగా వైద్యసిబ్బంది సేవలు అందుతున్నప్పటికీ, ప్రత్యేకంగా ఆరు మంది నిపుణ వైద్యుల సేవలు అందుబాటులో ఉండడం ద్వారా ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. అవసరమైన వారికి మెరుగైన చికిత్స కోసం రిఫర్ చేసిన వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ శిబిరాన్ని ఎన్.సి.డి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ సందర్శించి పలు సూచనలు చేశారు. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ శిబిరంలో మొత్తం 264 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, 11 మందికి పాప్ స్మియర్ పరీక్షలు, 35 మందికి ల్యాబ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక వైద్యాధికారులు, హోమియో వైద్యులు, మాస్ మీడియా అధికారులు, సూపర్వైజర్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, నర్సింగ్, ఫార్మసీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ రెండు ప్రాంతాల్లో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాలు ప్రజల నుంచి మంచి స్పందన పొందాయి.

## తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ

**తిరుమల, జై భీమ్ న్యూస్**

తిరుమల కొండపై భక్తుల రద్దీ కాస్త తగ్గింది. సోమవారం కావడంతో భక్తుల తాకిడి సాధారణ స్థాయిలో కొనసాగుతోంది. ప్రస్తుతం 10 కంపార్ట్‌మెంట్లలో భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచి ఉన్నారు. టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు శ్రీవారిని దర్శించుకోవడానికి సుమారు 8 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. నిన్న ఆదివారం (మార్చి 29) నాడు మొత్తం 80,774 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. వీరిలో 27,447 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా ఆదివారం ఒక్కరోజే శ్రీవారి హుండీ ఆదాయం రూ. 4.05 కోట్లుగా నమోదైంది. సాధారణంగా వారాంతాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉండి, కంపార్ట్‌మెంట్లు అన్నీ నిండిపోతుంటాయి.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో స్పోర్ట్స్ బోర్డు ప్రాంగణంలో 'క్లీన్ అండ్ గ్రీన్' కార్యక్రమం ఘనంగా ముగింపు




**హన్మకొండ, 30 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల వారాంత శిబిరం సోమవారం ఘనంగా ముగిసింది. మార్చి 23న ప్రారంభమైన ఈ ఏడు రోజుల శిబిరంలో భాగంగా విద్యార్థులు స్పోర్ట్స్ బోర్డు ప్రాంగణంతో పాటు యూనివర్సిటీ క్యాంపస్‌ను శుభ్రపరచి, పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. శిబిరం సందర్భంగా వాలంటీర్లు బీమాపల్లి గ్రామంలో గ్రామ సుందరీకరణ పనులు చేపట్టి ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. శ్రీరామ నవమి సందర్భంగా ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే యువతను తప్పుదారి పట్టించే మత్తు పదార్థాల వినియోగం (డ్రగ్స్) నివారణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం, వాటి సంరక్షణపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్లు ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కుమార్ తెలిపారు. ముగింపు కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, శ్రీరామ నవమి రోజున కూడా అంకితభావంతో సేవలు అందించిన విద్యార్థులను అభినందించారు. సేవా కార్యక్రమాల ద్వారా కాకతీయ విశ్వవిద్యాలయ ప్రతిష్టను మరింతగా పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. పి. భాస్కర్, ఎన్ఎస్ఎస్ కార్యాలయ సిబ్బంది శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు. ముగింపు సందర్భంగా వంటవార్పు నిర్వహించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహంగా సాగాయి. చివరగా వాలంటీర్లు ఆటలు, పాటలతో శిబిరాన్ని ఆనందోత్సాహాల మధ్య ముగించారు.

## మల్లన్న ఆలయ హుండీ లెక్కింపు



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపు సోమవారం లెక్కించారు. 39 రోజులకుగాను హుండీ ద్వారా ఆదాయం రూ.36,46,071 వచ్చింది. వివిధ ఆర్థిక సేవ టికెట్ల ద్వారా రూ.1,21,68,468 ఆదాయం వచ్చినది. 39 రోజులకు మొత్తం ఆదాయం రూ.1,58,14,539 సమకూరినట్లు దేవాలయ కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్ తెలిపారు. మిశ్రమ వెండి బంగారం సీల్ చేసి హుండీలో భద్రపరచారు. ఈ హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ,వరంగల్ డివిజన్ పరిశీలకులు డి.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కమ్మగొని ప్రభాకర్, ఐనవోలు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్స్ కుమారస్వామి,పరమేశ్వరి, ధర్మకర్తల మండలి సభ్యులు, శ్రీ వెంకట అన్నమాచార్య సేవ ట్రస్ట్, కరీంనగర్ వారు దేవాలయ అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ సేవా పథకం శిబిరం ఘన ముగింపు






## పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి

**హన్మకొండ, మార్చి 30, 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రజాపాలన కార్యక్రమం భాగంగా కే.యూ. కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (కో-ఎడ్యుకేషన్) ఎన్ఎస్ఎస్ యూనిట్లు నిర్వహించిన ఏడు రోజుల ప్రత్యేక శిబిరం సోమవారం ఘనంగా ముగిసింది. విద్యార్థుల ఉత్సాహం, చురుకుదనంతో ముగింపు సమావేశం విజయవంతంగా జరిగింది. ముగింపు కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్కిట్స్, పాటలు, వినోదాత్మక క్రీడలతో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు సృజనాత్మకతతో పాటు జట్టు భావాన్ని ప్రతిబింబించాయి. శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, గత ఏడు రోజులుగా నిర్వహించిన సేవా కార్యక్రమాలు, నేర్చుకున్న విలువలను వివరించారు. ఈ కార్యక్రమానికి కే.యూ. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ప్రొఫెసర్ ఈసం నారాయణ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. రమణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. ఎం. సౌజన్య, డా. డి. శైలజ హాజరై వాలంటీర్ల క్రమశిక్షణ, అంకితభావాన్ని ప్రశంసించారు. ముగింపు సభలో భాగంగా విద్యా ప్రావీణ్యం కనబరిచిన, శిబిరంలో చురుకుగా పాల్గొన్న వాలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. సమాజ సేవ పట్ల మరింత నిబద్ధతతో ముందుకు సాగుతామని వాలంటీర్లు సంకల్పం వ్యక్తం చేశారు. సానుకూల వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సేవాభావాన్ని మరింత పెంపొందించిందని నిర్వాహకులు తెలిపారు.

# "అరైవ్ అలైవ్ ఫేజ్-3"లో భాగంగా జైపూర్‌లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం





## మైనర్‌లకు వాహనాలు ఇవ్వరాదు... ప్రమాదరహిత రామగుండం లక్ష్యంగా సమిష్టి కృషి

**రామగుండం, మార్చి 30, 2026(జై భీమ్ న్యూస్)**

రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "అరైవ్ అలైవ్ ఫేజ్-3" కార్యక్రమంలో భాగంగా జైపూర్ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో దుబ్బపల్లి ఫంక్షన్ హాల్ వద్ద రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ప్రజా ప్రగతి ప్రణాళికలో భాగంగా ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సులు, కంటి వైద్య శిబిరాలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న యువకులు, కార్మికులు, విద్యార్థులు రోడ్డు భద్రతపై తెలుసుకున్న విషయాలను తమ గ్రామాలు, కాలనీలు, స్నేహితులు, కుటుంబ సభ్యులకు తెలియజేసే దూతలుగా మారాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించేలా చైతన్యవంతం చేయడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని హెచ్చరిస్తూ, తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. రాత్రి సమయంలో డ్రైవింగ్ చేసేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్డుపై నడిచే వారిని గమనిస్తూ వాహనాలు నడపాలని తెలిపారు. కనీస జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొంటూ, ప్రతి ఒక్కరి సహకారంతో రామగుండం కమిషనరేట్‌ను ప్రమాదరహిత ప్రాంతంగా మార్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ నవీన్, చెన్నూర్ టౌన్ ఇన్స్పెక్టర్ బన్సీలాల్, చెన్నూర్ రూరల్ సీఐ కృష్ణ, జైపూర్ ఎస్ఐ రాజశేఖర్ తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహణ






**వరంగల్, 30 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ ఐఎంఏ హాల్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల కోసం వైద్య పరీక్షలు పూర్తి చేసి ఫిట్‌నెస్ పొందిన వారికి వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ, హజ్ యాత్ర ఒక పవిత్రమైన యాత్ర అని, దీనికి వెళ్లే యాత్రికులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తప్పనిసరిగా వ్యాక్సినేషన్ చేయించుకోవాలని సూచించారు. వ్యాక్సినేషన్ ద్వారా ఆరోగ్య పరిరక్షణ సాధ్యమవుతుందని, ప్రతి యాత్రికుడు నియమ నిబంధనలు పాటిస్తూ ఆరోగ్యవంతంగా యాత్రను విజయవంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. డీఎంహెచ్ఓ డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, జిల్లాలో హజ్ యాత్రికులందరికీ పూర్తి స్థాయిలో వ్యాక్సినేషన్ అందించేందుకు జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షణలో కార్యక్రమం కొనసాగుతున్నదన్నారు. వరంగల్ జిల్లాలో మొత్తం 64 మంది హజ్ యాత్రికులు ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి చేసుకోగా, అందులో 58 మంది ఈరోజు వ్యాక్సినేషన్ పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఐఓ డాక్టర్ ప్రకాష్, ఎంజీఎం ఆసుపత్రి వైద్య నిపుణులు, సయ్యద్ షా గులాబీ అఫ్జల్ బిజ్బాని, హజ్ సొసైటీ వరంగల్ అధ్యక్షుడు జనాబ్ మహ్మద్ సర్వర్ మొహియుద్దీన్ ఘాజీ, అడ్వకేట్ షేక్ అబ్దుల్ ఖలీల్, రబ్బాని ఇస్లామియా కాలేజ్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు మహ్మద్ అఫ్జల్ మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ముంబైలో ఏప్రిల్ 7న ఎంఆర్పీఎస్ జాతీయ కార్యవర్గ సమావేశం విజయవంతం చేయాలి: బొచ్చు తిరుపతి మాదిగ




**హన్మకొండ, 30 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

ముంబైలో ఏప్రిల్ 7న జరగనున్న ఎంఆర్పీఎస్ జాతీయ కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కేయూ విద్యార్థి జేఏసీ చైర్మన్ బొచ్చు తిరుపతి మాదిగ పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఎంఎస్ఎఫ్ కేయూ అధ్యక్షుడు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ముంబైలో జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కీలక సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ జాతీయ కార్యవర్గ సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశవ్యాప్తంగా వర్గీకరణ అమలు కాని రాష్ట్రాలలో దానిని అమలు చేయించేందుకు పోరాటాన్ని మరింత ఉధృతం చేసే అంశాలపై చర్చ జరగనుందని చెప్పారు. అలాగే దేశంలో దళితులపై జరుగుతున్న దాడులు, వివిధ ప్రజా సమస్యలు వంటి కీలక అంశాలు సమావేశంలో ప్రస్తావనకు రానున్నాయని వివరించారు. భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన దిశానిర్దేశం ఈ సమావేశంలో ప్రకటించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎస్ సీనియర్ నాయకులు మంద భాస్కర్ మాదిగ, ఇంచార్జి డా. వడ్డేపల్లి మధుకర్ మాదిగ, అధికార ప్రతినిధి మారపల్లి రాణా ప్రతాప్ మాదిగ, అరపల్లి తిలక్ మాదిగ, రొడ్డ రాంబాబు మాదిగ, రాజు మాదిగ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నం అడిగినందుకు విద్యార్థినులకు శిక్ష

## నల్గొండ గురుకులంలో అమానుష ఘటన

**నల్గొండ జిల్లా/దామరచర్ల, 30 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థినులపై అమానుషంగా వ్యవహరించిన ఘటన వెలుగులోకి వచ్చింది. హాస్టల్‌లో సరిపడా భోజనం ఇవ్వలేదని, మరింత అన్నం ఇవ్వాలని అడిగిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ రాత్రి 8 గంటల నుండి 9 గంటల వరకు మోకాళ్లపై కూర్చోబెట్టి శిక్షించినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులు కడుపునిండా భోజనం పొందడం వారి ప్రాథమిక హక్కు కాగా, ఆహారం అడిగినందుకు ఇలాంటి శిక్షలు విధించడం తీవ్రంగా ఖండించదగినదని స్థానికులు, తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ఎక్కువ అన్నం, కూరలు ఇవ్వలేము" అంటూ విద్యార్థులను బెదిరించినట్లు సమాచారం. ప్రభుత్వం ప్రతి విద్యార్థికి 'డైట్ చార్జీలు' పేరుతో నెలకు నిధులు విడుదల చేస్తుండగా, బియ్యం సివిల్ సప్లైస్ ద్వారా సరఫరా అవుతోంది. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపం, మెస్ నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులకు సరిపడా, నాణ్యమైన భోజనం అందడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఘటన నిధుల వినియోగంపై కూడా అనుమానాలను రేకెత్తిస్తోంది. ఈ ఘటనపై వెంటనే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం కోసం పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు.



# అసెంబ్లీలో వ్యాఖ్యలపై ఆగ్రహం: కౌశిక్ రెడ్డి ఇంటి ముందు యూత్ కాంగ్రెస్ నిరసన

**హుజురాబాద్, 30 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

అసెంబ్లీ సమావేశాల్లో చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ యూత్ కాంగ్రెస్ నాయకులు హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఇంటి ముందు నిరసనకు దిగారు. యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు కోడి గుడ్లు, టమాటాలతో నిరసన వ్యక్తం చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తపరిచారు. అనంతరం కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి తీవ్రంగా వ్యతిరేకత తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ పరిస్థితిని ఉత్కంఠభరితంగా మార్చారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు చల్లూరి రాహుల్ మాట్లాడుతూ, అసెంబ్లీ సమావేశాల్లో దళిత శాసనసభ్యులు కడియం శ్రీహరి పై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అత్యంత అవమానకరమని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధిగా ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని విమర్శించారు. వెంటనే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు పంజాల అరవింద్ గౌడ్ మాట్లాడుతూ, కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పకపోతే హుజురాబాద్ నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు. ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తించినందుకు ఆయన శాసనసభ్య సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆ వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రవణ్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు బండ నవీన్, ప్రధాన కార్యదర్శి శనిగరపు తరుణ్, చిట్యాల రేవంత్, మండల ఉపాధ్యక్షులు మేకల రాజ్ కుమార్, చల్లూరి విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శి పంజాల రాజు గౌడ్, నాయకులు ఎండీ సాధిక్, జన్ను ప్రసాద్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ ను గృహ నిర్బంధం చేశారనేది నా అనుమానం: రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ విశ్రాంతి తీసుకుంటున్నారని అందరూ భావిస్తున్నారని... కానీ, ఆయన గృహ నిర్బంధంలో ఉన్నారేమో అనేది తన అనుమానం అని అన్నారు. రావణుడి వల్లే రాముడి గొప్పతనం ఏమిటో తెలిసిందని... అలాగే కేసీఆర్ ఉండటం వల్ల తనకు గుర్తింపు వచ్చిందని చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీ నేత కె. లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. అవి అవగాహన లేని వ్యాఖ్యలని, లక్ష్మణ్ ఎలా డాక్టర్ అయ్యారో అర్థం కావడం లేదని ఘాటుగా విమర్శించారు. నియోజకవర్గాల సంఖ్య పెరిగినా భౌగోళికంగా గ్యాప్ అలాగే ఉంటుందని, ఈ విషయంలో తెలంగాణను తెలివిగా మోసం చేస్తున్నారని ఆరోపించారు. సీట్ల పెంపు విషయంలో ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోందని అన్నారు. కేంద్రానికి కేవలం ఐదు ఉత్తరాది రాష్ట్రాల సీట్లు సరిపోతాయని, అదే జరిగితే దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.




# కొత్త ప్రియుడితో ఆలయంలో మలైకా అరోరా.. ఎవరీ హర్ష్ మెహతా?

బాలీవుడ్ నటి, ఫ్యాషన్ ఐకాన్ మలైకా అరోరా మరోసారి తన వ్యక్తిగత జీవితంపై జరుగుతున్న చర్చతో వార్తల్లో నిలిచారు. నటుడు అర్జున్ కపూర్‌తో విడిపోయిన తర్వాత ఆమె కొత్త బాయ్‌ఫ్రెండ్‌తో డేటింగ్‌లో ఉన్నారనే ఊహాగానాలు జోరందుకున్నాయి. ఈ ప్రచారానికి బలం చేకూరుస్తూ, ఆదివారం ఆమె తన కొత్త ప్రియుడిగా భావిస్తున్న హర్ష్ మెహతాతో కలిసి రాజస్థాన్‌లోని ఆదినాథ్ జైన దేవాలయాన్ని సందర్శించారు. ఈ పర్యటనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆలయ సందర్శన కోసం మలైకా తెలుపు రంగు కుర్తా ధరించి చాలా నిరాడంబరంగా కనిపించగా, హర్ష్ నీలిరంగు షర్ట్‌లో ఉన్నారు. మొదట ఈ పర్యటనను రహస్యంగా ఉంచాలనుకున్నప్పటికీ, మలైకా రాక గురించి తెలియడంతో ఆమెను చూసేందుకు భారీ సంఖ్యలో అభిమానులు, స్థానికులు ఆలయానికి తరలివచ్చారు. దీంతో అక్కడ కాస్త గందరగోళం నెలకొంది. అక్కడికి వచ్చిన వారితో ఈ జంట సెల్ఫీలు దిగారు. జనం తాకిడి పెరగడంతో స్థానిక అధికారులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. గత కొన్ని నెలలుగా మలైకాతో కనిపిస్తున్న ఈ హర్ష్ మెహతా ఎవరనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. 33 ఏళ్ల హర్ష్ మెహతా వృత్తిరీత్యా ఒక డైమండ్ వ్యాపారి. వీరిద్దరిపై డేటింగ్ పుకార్లు గత ఏడాది అక్టోబర్‌లో ముంబైలో జరిగిన ఎన్రికే ఇగ్లేసియాస్ మ్యూజిక్ కాన్సర్ట్ జరిగినప్పటి నుంచి మొదలయ్యాయి. ఆ షోలో ఇద్దరూ కలిసి కనిపించి, మాట్లాడుకుంటూ ఎంజాయ్ చేశారు. ఆ తర్వాత ఒకరి తర్వాత ఒకరు అక్కడి నుంచి వెళ్లిపోవడం కెమెరాలకు చిక్కడంతో వీరి మధ్య ఏదో ఉందనే ప్రచారం మొదలైంది. నవంబర్ 26న ముంబై ఎయిర్‌పోర్ట్‌లో రెండోసారి కనిపించడంతో ఈ ఊహాగానాలు మరింత బలపడ్డాయి. ఆ సమయంలో ఇద్దరూ కెమెరాలను తప్పించుకోవడానికి వేర్వేరుగా నడిచారు. మలైకా ముందు వెళ్లగా, ముఖానికి మాస్క్ ధరించిన హర్ష్ ఆమెను అనుసరించారు. చివరికి ఇద్దరూ ఒకే కారు ఎక్కి వెళ్లిపోవడంతో వారి సంబంధంపై వస్తున్న వార్తలు నిజమేనని చాలామంది భావించారు. గతంలో మలైకా నటుడు అర్జున్ కపూర్‌తో 2018 నుంచి రిలేషన్‌షిప్‌లో ఉండి, 2024లో విడిపోయారు. అంతకుముందు నటుడు, నిర్మాత అర్బాజ్ ఖాన్‌ను 1998లో వివాహం చేసుకుని, 2017లో విడాకులు తీసుకున్నారు. వీరికి అర్హాన్ ఖాన్ అనే కుమారుడు ఉన్నాడు. అయితే, తాజా డేటింగ్‌పై వస్తున్న వార్తలపై మలైకా గానీ, హర్ష్ గానీ ఇప్పటివరకు స్పందించలేదు.

# సోనమ్ కపూర్‌కు రెండో కుమారుడు..

### సోషల్ మీడియాలో భావోద్వేగ పోస్ట్



బాలీవుడ్ నటి, ఫ్యాషన్ ఐకాన్‌గా పేరుగాంచిన సోనమ్ కపూర్ రెండోసారి తల్లి అయ్యారు. ఆమె, వ్యాపారవేత్త అయిన భర్త ఆనంద్ అహూజాలకు రెండో సంతానంగా మగబిడ్డ జన్మించాడు. ఈ శుభవార్తను సోనమ్ సోమవారం సాయంత్రం సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. మార్చి 29న తమకు బాబు పుట్టాడని ఆమె తెలిపారు. “కృతజ్ఞతతో నిండిన హృదయాలతో మా అబ్బాయి రాకను ప్రకటిస్తున్నందుకు సంతోషిస్తున్నాము. మా కుటుంబం ఇప్పుడు మరింత పెద్దదైంది” అంటూ భావోద్వేగభరితమైన సందేశాన్ని పోస్ట్ చేశారు. తమ మొదటి కుమారుడు వాయు, తమ్ముడి రాకతో ఎంతో సంతోషంగా ఉన్నాడని కూడా ఆమె పేర్కొన్నారు. సోనమ్ కపూర్, ఆనంద్ అహూజాల వివాహం 2018లో జరిగింది. వీరికి 2022 ఆగస్టులో తొలి సంతానంగా వాయు జన్మించాడు. గతేడాది నవంబర్‌లో దివంగత ప్రిన్సెస్ డయానాను గుర్తుచేసేలా ప్రత్యేక ఫొటోషూట్‌తో సోనమ్ తన రెండో గర్భాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. సోనమ్ ఈ వార్తను పంచుకున్న వెంటనే బాలీవుడ్ పరిశ్రమ నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. కరీనా కపూర్, కియారా అద్వానీ, సోనమ్ సోదరి రియా కపూర్ సహా పలువురు ప్రముఖులు సోషల్ మీడియా ద్వారా ఈ దంపతులకు అభినందనలు తెలిపారు.





# హనీ రోజ్‌కు చేదు అనుభవం

తెలుగు, మలయాళ చిత్రాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ హనీ రోజ్‌కు కేరళలో అనూహ్యమైన రీతిలో ఒక చేదు అనుభవం ఎదురైంది. అభిమానుల అత్యుత్సాహం శృతిమించడంతో ఆమె తీవ్ర అసౌకర్యానికి లోనయ్యారు. కేరళలోని ఒక నూతన షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వెళ్లిన సందర్భంలో ఈ ఘటన చోటుచేసుకుంది. హనీ రోజ్‌ను చూడటానికి వేల సంఖ్యలో అభిమానులు మాల్ వద్దకు చేరుకున్నారు. ప్రారంభంలో పరిస్థితి సజావుగానే ఉన్నప్పటికీ, ఆమె లోపలికి వెళుతున్న సమయంలో ఒక్కసారిగా జనం సెల్ఫీల కోసం ఎగబడ్డారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు అభిమానం ముసుగులో హద్దులు దాటారు. సెల్ఫీ తీసుకునే నెపంతో ఆమెకు అత్యంత దగ్గరగా రావడమే కాకుండా, ఏకంగా ఆమె నడుమును తాకుతూ అసభ్యంగా ప్రవర్తించారు. అనూహ్యంగా ఎదురైన ఈ పరిణామంతో హనీ రోజ్ ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. తనను ఇబ్బంది పెడుతున్నారని గ్రహించిన ఆమె, వెంటనే ఆ వ్యక్తుల నుంచి దూరంగా జరిగి అక్కడి నుంచి నిష్క్రమించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీనిపై నెటిజన్లు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. తారల పట్ల గౌరవం ఉండాలి కానీ, ఇలాంటి వికృత చేష్టలు సరికాదు అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.